## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:92 | మంగళవారం అక్టోబరు 28 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరు..

### ప్రతిపాదించిన జస్టిస్ గవాయ్



2లో

## డిజిటల్ అరెస్ట్..

### అత్యంత భయంకరమైన ముప్పు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

దిల్లీ: డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు.

పేజి 2లో





### మనీవ్యూ'కు టోపీ..

## 3 గంటల్లో రూ.49 కోట్లు దోచేశారు..

రుణాలిచ్చే యాప్‌నకే సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ పెట్టారు. యాప్ ఏపీఐ సిస్టమ్‌లోకి చొరబడిన హ్యాకర్లు.. మూడు గంటల వ్యవధిలోనే రూ.49 కోట్లు కొట్టేశారు . జాతీయ మీడియా కథనాల ప్రకారం..

విజ్డమ్ ఫైనాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నడుస్తోన్న మనీవ్యూ యాప్ ను హ్యాకర్లు టార్గెట్ చేశారు. దుబాయ్, చైనా, హాంకాంగ్, ఫిలిప్పైన్స్ నుంచి అంతర్జాతీయ ముఠా సైబర్ దాడికి పాల్పడింది. యాప్‌నకు చెందిన ఏపీఐ కీని ఉపయోగించి మూడు గంటల వ్యవధిలో రూ.49 కోట్లను 653 నకిలీ ఖాతాల్లోకి బదిలీచేశారని బెంగళూరులోని సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ వెల్లడించింది. దుబాయ్‌లోని భారత సంతతికి చెందిన వ్యక్తి ఈ దాడికి సూత్రధారని వెల్లడించింది.

పేజి 2లో



## మొంథా తుపాను..

### ఒక్కో కుటుంబానికి రూ.3 వేల సాయం: చంద్రబాబు



- పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి.
- పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలి.
- కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలి.
- పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.
- జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలి.
- భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనే విధంగా ఈ కార్యాచరణ ఒక రోల్‌మోడల్‌గా ఉండాలి.





### పంటలు కొనుగోలు చేయాలి: సీఎం రేవంత్

2లో

- పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత మరియు తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.
- పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించారు.
- తేమ శాతం 12% మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.
- పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ విషయంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ కూడా రాశామని తెలిపారు.



## మొంథా తుపాను..

### సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు కు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు.

పేజి 2లో

## తుపానుపై సామాజిక మాధ్యమాల్లో సంయమనం పాటించాలి: హోంమంత్రి అనిత



అమరావతి: 'మొంథా' తుపాను నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు సమాచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత సూచించారు. తుపానుపై సామాజిక మాధ్యమాల్లో సంయమనం పాటించాలని.. థంబ్‌నెయిల్స్‌తో ప్రజలను తప్పుదారి పట్టించవద్దని పేర్కొన్నారు. సంచలన హెడ్డింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని.. తప్పుడు ప్రచారాలకు, గందరగోళానికి ఆస్కారం ఇవ్వొద్దని పేర్కొన్నారు.

## పత్తిలో తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలి: మంత్రి తుమ్మల

పేజి 2లో



## గేట్లు, స్లూయిజ్‌లు, సక్రమంగా పనిచేసేలా చూడండి



2లో



## కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్

మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనుందని తెలిపారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధికారులకి పలు కీలక సూచనలు చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లాలో 12 మండలాలపై మొంథా తుపాను ప్రభావం ఉంటుందని తెలిసిన క్రమంలో ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలని సూచించారు పవన్ కల్యాణ్.

పేజి 2లో



2లో

## ఆట డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

## రోటల్ క్లబ్ భువనగిరి సెంటర్ ఆధ్వర్యంలో కార్మికులకు దుస్తులు పంపిణీ.

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:బిబి**



రోటరీ క్లబ్ అఫ్ భువనగిరి & రోటరీ క్లబ్ అఫ్ భువనగిరి సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్, మెంబర్షిప్ ఎక్స్టెన్షన్ తెలంగాణ 3150 రోటరీ జిల్లా గారి దాతృత్వంలో... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా, సత్తనపల్లి వద్ద... సత్యేంద్ర సిమెంట్ వర్క్స్, సత్తనపల్లి కార్మికులకు దుస్తులను పంపిణీ చేసిన డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి అధినేత, జైపాల్ బోల్ట్ సెట్టింగ్ సెంటర్ ఔషపూర్ హైదరాబాద్ మరియు పలుగుల నాగేశ్వరరావు అధ్యక్షులు గార్లు. ఈ కార్యక్రమంలో గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ కాకతీయ రీజియన్, పక్కీర్ కొండల్ రెడ్డి మాజి అధ్యక్షులు భువనగిరి సెంట్రల్, కరిపే నర్సింగ్ రావు మాజి అధ్యక్షులు,కార్యదర్శి తవిటి వెంకట్ నారాయణ, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి ఎన్నిక అధ్యక్షులు, సభ్యులు దిడ్డి సత్యం, జిట్టా భాస్కర్ రెడ్డి, కదారు రమేష్ బాబు, గోదల వెంకట్ రెడ్డి,పోకల యాదగిరి, పాశం పండరినాథ్, తునికి మురళి, సిమెంట్ బెంచ్ తయారీదారులు కె. మల్లిఖార్జున రావు, కె. శ్రీనివాస్ రావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.27)**



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకూర జంగయ్య గౌడ్ సోదరుడు కీ.శే.పాలకూర సత్తయ్య గౌడ్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన నెమరగోముల గ్రామ వివిధ పార్టీల నాయకులు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆముదాల చంద్రయ్య గౌడ్,కొరిమిళ్ళ బుచ్చిరెడ్డి,తంతరపల్లి రాంచందర్ గౌడ్,సుంకరి జంగారెడ్డి,కొరిమిళ్ళ ప్రభాకర్ రెడ్డి,ఎండి సలీం ఖాన్,ఆముదాల చంద్రశేఖర్ గౌడ్ ఆముదాల చంద్రశేఖర్ గౌడ్,నామాల బాలరాజు గౌడ్,ఆముదాల శ్రీధర్ గౌడ్,ఆముదాల రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 27: ( కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వింజపల్లి మహిళా సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సోమవారం ప్రారంభించారు. రైతులు అరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని రైతులకు మేలు చేయాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సోమవారం ప్రారంభం చేయడం జరిగింది. గ్రామ రైతులు ప్రజలు కోరిన వెంటనే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోలు కేంద్రం ను మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయిని నిర్మల , ఏపిఎం శ్రీనివాస్ రాజమౌళి దూలం శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం రాజిరెడ్డి మహిళా సంఘం అధ్యక్షురాలు మంగవ్వ శైలజ లక్ష్మి అనిత మహిళా సంఘం సభ్యురాలు రైతులు హమాలీలు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## 20 మంది మహిళలకు దక్కిన మద్యం దుకాణాలు

**-జిల్లాలో 93 మద్యం దుకాణాలు**

**జన సముద్రం న్యూస్, కోహెడ, అక్టోబర్ 27: (కోహెడ ప్రసాదరావు)**




సిద్దిపేట జిల్లాలో మద్యం దుకాణాలకు సోమవారం నిర్వహించిన డ్రాలో 20 మంది మహిళలు మద్యం టెండర్లను దక్కించుకున్నారు. మొత్తం జిల్లాలో 93 మద్యం దుకాణాలకు గాను టెండర్లు నిర్వహించారు. జిల్లాలో పెద్ద ఎత్తున టెండర్లకు దరఖాస్తులు వచ్చాయి. ఒక మద్యం దుకాణానికి 3 లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. జిల్లాలో పలువురు మద్యం దుకాణాలను దక్కించుకునేందుకుగాను పెద్ద సంఖ్యలో టెండర్లకు దరఖాస్తులు చేశారు. దీంతో కోట్లాది రూపాయల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి, సమక్షంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి మద్యం దుకాణాలకు డ్రా తీశారు. 93 మద్య దుకాణాలలో 20 మంది మహిళలు దక్కించుకోవడం గమనార్హం. మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు రేపటిలోగా కల్లా మొత్తం డిపాజిట్ లో ఆరు వంతు లైసెన్స్ ఫీజు ప్రభుత్వ ఖజానాకు చెల్లించి, కొత్త దుకాణాలను పొందవచ్చునని జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు. డిసెంబర్ ఒకటవ తేదీ నుండి 2027 సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఈ దుకాణాల లైసెన్స్ కాలపరమితి ఉంటుందని ఆయన వివరించారు. ఇది ఇలా ఉండగా మద్యం దుకాణాలను పొందేందుకుగాను పలువురు లక్షలాది రూపాయలను డిపాజిట్ల రూపంలో సమర్పించగా డ్రాలో అదృష్టంతమకు వరించలేదని చిన్నబుచ్చుకున్నారు. మొత్తం మీద మద్యం టెండర్లు కొందరికి మోదాన్ని, మరికొందరికి ఖేదాన్ని మిగిల్చాయి.

# మొంథా తుపాను..

మొదటి పేజీ తరువాయి

**శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు రెడ్ అలర్ట్**

"ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్

మొదటి పేజీ తరువాయి

ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి అవసరమైన ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు, గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ప్రజలకి తెలియ జేయాలని సూచించారు పవన్ కల్యాణ్. ప్రజలు ఎలాంటి ఆందోళనకి గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొంథా తుపాను తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. తుపాను దృష్ట్యా విద్యుత్ స్తంభాలు ఒకవేళ పడిపోతే వాటి పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగుల వివరాలు తెలుసుకొని.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని దిశానిర్దేశర చేశారు. 24 గంటలూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

## ఆట డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ.24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేచేశారు. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండని పిలుపునిచ్చారు.

## గేట్లు, స్ల్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేసేలా చూడండి

మొదటి పేజీ తరువాయి

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఈ స్దాయి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు. గేట్లు, స్ల్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. చెరువులు, కాల్వగట్లు కోతకు గురైతే తక్షణమే మరమ్మతులు చేయాలని ఆజ్ఞాపించారు. దిగువకు నీరు విడుదల చేసే ముందు, సమీప నీటి ప్రవాహ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు మార్గనిర్దేశర చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు కడా స్పెషల్ కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకి తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకోని, బుడమేరు డైవర్షన్ ఛానెల్‌పై నిరంతర నిఘా ఉంచాలని దిశానిర్దేశర చేశారు. వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు యూటీ వరకు విజయవాడ నగర పరిధిలో.. పాత బుడమేరు సమీప ప్రాంతంలో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. ఎర్ర కాలువ, యనమదురు డ్రైన్, బురద కాలువ, సుద్ద వాగు, ఏలేరు రిజర్వాయర్, రైవాడ కాలువ వంటి వాటిపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖలతో ఎప్పటికప్పుడూ సమన్వయం చేసుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు సూచనలు చేశారు.

## పత్తిలో తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలి: మంత్రి తుమ్మల

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పత్తి విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. పత్తిలో తేమ 12 శాతం మించితే.. కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని.. పత్తి రైతులకు మద్దతు ధర దక్కేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు.

# డిజిటల్ అరెస్ట్..

### అత్యంత భయంకరమైన ముప్పు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

మొదటి పేజీ తరువాయి



పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు.

సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# మనీవ్యూ'కు టోపీ..

### 3 గంటల్లో రూ.49 కోట్లు దోచేశారు..

మొదటి పేజీ తరువాయి

బెళగావిలోని ఇస్మాయిల్ నుంచి వర్చువల్ ప్రైవేట్ సర్వర్ ను కొనుగోలు చేసి, సైబర్ దాడికి పాల్పడ్డాడు.

రూ.10 కోట్లు ఇవ్వకపోతే మీ కుమారుడిని చంపేస్తాం!

ఈ కేసులో బెంగళూరు కు చెందిన సీసీబీ.. ఇస్మాయిల్‌తో పాటు మహారాష్ట్రకు చెందిన మరో వ్యక్తిని అరెస్టు చేసింది. ఈ రెండో నిందితుడు పేరు మీద ఉన్న నకిలీ ఖాతాకు కూడా డబ్బు బదిలీ అయింది. అలాగే ఇతర బ్యాంక్ ఖాతాల్లోని రూ.10 కోట్లను అధికారులు ఫ్రీజ్ చేశారు. ల్యాప్‌టాప్‌లు, పెన్‌డ్రైవ్‌లను సీజ్ చేశారు. దుబాయ్‌లో ముగ్గురు, హాంకాంగ్‌లో ఇద్దరు అనుమానితులను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, మనీవ్యూ వంటి యాప్‌లు.. బ్యాంకులు, సర్వర్లతో కమ్యూనికేట్ చేయడానికి అనుమతించే డిజిటల్ ఇంటర్‌ఫేస్‌నే ఏపీఐ అంటారు.

# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరు..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ఎంపికయ్యే అవకాశాలున్నాయి. తదుపరి సీజేఐగా ఆయన పేరును ప్రతిపాదిస్తూ సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ కేంద్ర న్యాయశాఖకు లేఖ పంపారు. ఈ మేరకు అధికారిక వర్గాలు సోమవారం వెల్లడించాయి.సీజేఐ పదవీ విరమణకు నెల రోజుల ముందుగా తదుపరి ప్రధాన న్యాయమూర్తి నియామక ప్రక్రియను ప్రారంభించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ ఏడాది మే నెలలో సీజేఐగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం నవంబరు 23తో ముగియనుంది. దీంతో తదుపరి సీజేఐ నియామకం కోసం కేంద్రం ఇటీవల ప్రక్రియను ప్రారంభించింది.

**మేమొస్తే చెత్తబుట్టలోకి వక్ఫ్ చట్టం: తేజస్వి**

సాధారణంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో అత్యంత సీనియర్‌ను ఈ పదవి వరిస్తుంది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ తర్వాత సుప్రీంకోర్టులో జస్టిస్ సూర్యకాంత్ సీనియర్‌గా ఉన్నారు. ఆయన నియామకానికి రాష్ట్రపతి ఆమోదం లభిస్తే.. 53వ భారత ప్రధాన న్యాయమూర్తిగా నవంబరు 24న ప్రమాణం చేస్తారు. 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగుతారు. జస్టిస్ సూర్యకాంత్ హరియాణాలోని హిస్సార్ జిల్లాలో 1962 ఫిబ్రవరి 10న మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.

# మొంథా తుపాను..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రం వైపు వేగంగా దూసుకొస్తున్న మొంథా తుపానుపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు (%జమ్ఝుఅంతీఝుఝుఎబ%) టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని పేర్కొన్నారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనే విధంగా ఈ కార్యాచరణ ఒక రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం అధికారులకు సూచించారు."పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలి. ప్రభావిత జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలి. ఎక్కడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలి. జిల్లాల్లో తుపాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదే. వాలంటీర్లుగా వచ్చే వారిని సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగమంతా నిబద్ధతతో పనిచేసి మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవాలి. మానవ ప్రయత్నంలో ఎలాంటి అలసత్వం కనిపించకూడదు" అని సీఎం పేర్కొన్నారు.

## రైతులకు నష్టం జరగకుండా పంటలు కొనుగోలు చేయాలి: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణకు వర్ష సూచన దృష్ట్యా రైతులకు నష్టం కలగకుండా పంటలు కొనుగోలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం ఆదేశాలతో సాయంత్రం కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. పంటల కొనుగోళ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించనున్నారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించారు. అంతకు మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహన్‌కు లేఖ రాశామని.. పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

# అకాల వర్షాలను ప్రకృతి వైపరీతంగా గుర్తించి కరువు మండలంగా ప్రకటించాలి...

**●అటకెక్కిన కాంగ్రెస్ పంట బీమా హామీ**

**●ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న రైతులు**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 27,

ఎర్రుపాలెం మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు రైతుల సమస్యలపై రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుల దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ సిపిఎం ఎర్రుపాలెం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజులుగా వివిధ గ్రామాలలో క్షేత్రస్థాయిలో వివిధ పంటలు పరిశీలన, రైతు సమస్యలను సర్వే చేయటం జరిగిందని ఈ సమస్యలను వినతి పత్రం మండల అధికారికి అందించడం జరిగిందన్నారు.





సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలను ప్రకృతి వైపరీతంగా గుర్తించి ఎర్రుపాలెం కరువు మండలంగా ప్రకటించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉచిత పంట బీమా పథకం అమలుచేస్తానని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నా నాలుగు సీజన్లలో పంట దెబ్బతిన్న పండించిన పంటలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా తుడిచిపెట్టుకుపోతున్న ఇచ్చిన పంట బీమా హామీని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మేనమేషాలు లెక్కిస్తుందని. దీంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడల్లా రైతులు నిలువునా మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పంట బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని సిసిఐ పత్తి తేమ శాతం నిబంధను ఎత్తివేసి ఆంక్షలు లేకుండా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలన్నారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని పెండింగ్ లో ఉన్న సన్న వడ్ల బోనస్ రైతులు ఖాతాలో వేసి రాబోయే దాన్యం ప్రభుత్వానికె అమ్ముకునే భరోసా కల్పించాలన్నారు. రైతు ఋణ మాఫీ చేయాలని భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ మండల కమిటి సభ్యులు నల్లమోతు హనుమంతరావు, దూదిగం భసవయ్య,షేక్ లలా,షేక్ నాగుల మీరా,లగడపాటి అప్పారావు, కన్నెబోయిన శ్రీనివాస్, కుడెలి నాగేశ్వరావు, తాళ్లూరి వెంకట నారాయణ,తల్లపురెడ్డి వెంకట రెడ్డి, కరీం, సుబ్బ రెడ్డి, పుల్ల రావు, కోటేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, కో%శీ%డెపాటి శివయ్య, రైతులు పాల్గొన్నారు...

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

జనసముద్రం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి (అక్టోబర్27)

ఈ రోజు ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్పీ విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యెలగంధుల బిక్షపతి మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ గారు హాజరై మాట్లాడుతూ సిజెఐ గారి మీద డాడీ ని నిరసిస్తూ నవంబర్ 1న, హైదరాబాద్ లో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ ర్యాలీ పెద్ద ఎత్తున విజయవంతం చేయుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా లోని అన్ని మండల కేంద్రాల నుండి గ్రామాల నుండి బస్సులు వచ్చేలా మండల కమిటీ నాయకత్వం జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు సమావేశాలు నిర్వహించుకోవాలి, ఛలో



హైదరాబాద్ అత్యంత సవాల్ తో కూడుకున్నది మన దళితుల ఆత్మ గౌరవం కోసం జరుగుతుంది కాబట్టి సీనియర్ నాయకులు ప్రతి మాదిగ బిడ్డ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరుతూ అనంతరం జిల్లా కేంద్రంలో ని డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం వద్ద వి స్టాండ్ విత్ సిజెఐ బి ఆర్ గవై ప్లకార్డ్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ. ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణి, ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి గుంట్రెడ్డి రాజు మాదిగ,రాజన్న సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు బడుగు లింగయ్య మాదిగ, తంగళ్లపల్లి మండల అధ్యక్షులు సావనపెల్లి బాలయ్య మాదిగ, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు సోమారపు శరవింద్ మాదిగ, కోనరావుపేట మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్ మాదిగ,వీర్నపల్లి మండల గద్దరాశి భగవంత్ మాదిగ, రుద్రంగి మండల అధ్యక్షులు దయ్యాల నారాయణ మాదిగ,గంబీరావుపేట మండల ప్రధాన కార్యదర్శి నరేష్ వర్మ మాదిగ,ఉపాధ్యక్షులు ప్రశాంత్ మాదిగ, సీనియర్ నాయకులు అందె సామియేలు మాదిగ, గుండెల్లి దేవరాములు మాదిగ, ఆవునూరి లచ్చన్న మాదిగ, మల్లారం రాజయ్య మాదిగ, ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# శాస్త్ర విద్యా సాధన కోసం పోరాటాలు నిర్వహించాలి.

**●టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 27

మహబూబాబాద్ టౌన్ 18వ పిడిఎస్యు మహాసభను నువ్వు నూనావత్ సుస్మాంత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభకు టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ... పిడిఎస్సి విద్యార్థి సంఘం సమాజంలో గుర్తింపును కలిగి దేశంలో సమ సమాజం రావాలని పోరాడుతుందని ఇటువంటి విద్యార్థి సంఘం నిరంతరం విద్యార్థుల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని కొనియాడారు నేడు దేశంలో రాష్ట్రంలో పాలకవర్గ పార్టీలు విద్యా రంగాన్ని




విస్మరిస్తున్నాయని అందులో భాగంగానే తక్కువ నిధులు కేటాయిస్తూ ప్రాథమిక విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఉన్నత విద్యను గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు ప్రైవేటు సంస్థలు పుట్టగొడుగుల వలె పుట్టుకొస్తున్నాయనీ మరో ప్రక్కన ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి అని తెలిపారు. విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల పక్షాన పిడి ఎస్ యు విద్యార్థి సంఘం బలమైన సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

అనంతరం నూతన పి డి ఎస్ యు టౌన్ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. టౌన్ అధ్యక్షుడిగా సుష్మత్ ఉపాధ్యక్షుడిగా ఎండి ఆసిఫ్ కార్యదర్శిగా ఎస్కే షబ్బీర్ సహాయ కార్యదర్శిగా బైరి దిలీప్ కోశాధికారిగా జస్వంత్ తో పాటు నలుగురు సభ్యులు 9 మందితో కమిటీ ఎన్నుకున్నారు.ఈ మాసభలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదారపు నాగరాజు భువనగిరి మధు జిల్లా కోశాధికారి మునగాల మహేష్ మాట్లాడారు..

ఈ కార్యక్రమంలో భరత్, వికాస్, సంజయ్, రుతిక్ పాషా, షబ్బీర్, భరత్ వివిధ కాలేజీల హాస్టల్లో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంకేమ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లాలి..

**●కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు**

జనసముద్రం న్యూస్ ఇల్లంతకుంట అక్టోబర్ 27

గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని,సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధిగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.

సోమవారం రోజున పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా 6,28,000/- విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలి కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని,పదేళ్లనుండి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత సన్న





బియ్యం,రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ పథకం పెంపులాంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చాయని,అలాగే నూతన రేషన్ కార్డులు,నంబర్ ఆడిషన్స్,మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని ఇది జనాల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.కోవర్ట్,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు మాతృమూర్తి దశదిన ఖర్మ కు హాజరైన

**గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 27




మహబూబాబాద్ జిల్లాకేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ కేసముద్రం లో మహబూబాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు మాతృమూర్తి వల్లబు లక్ష్మి దశదిన ఖర్మ కు కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి నీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ధార ఇందు భారతి,గడ్డం అశోక్,సింగారపు సతీష్, కాలేరు నెతాజీ, బానోత్ నరేష్, రంగు రాము అలిసిరి రవి బాబు తదితరులు ఉన్నారు.

# మాయమై పోతున్న మనుషులను కాపాడేందుకే నా ప్రకృతి పోరాటం!

**కళాకారుడు కా "సత్యన్న జ్ఞాపకార్థంగా మొక్కలు ఇచ్చిన!**

**హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ...........**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 27

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నేను పోర్షన్ ఏరియాలో కళాకారుడు సత్యనారాయణ పెదకర్మ సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు.కూతుర్లు. అల్లుళ్లు కు మొక్కలు ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న



**ఈ సందర్భంగా మాట్లాడుతూ.........**

54 లక్షల జీవరాశులల్లో మన మానవ జీవి గొప్పది ఎందుకంటే వాటికంటే మనకు ఆలోచన చేసే ఒక గొప్ప అవకాశం మనకి ఇచ్చాడు. కాని ఈ రోజు ఈ తెలివిగల మనిషి చేసిన తప్పిదాలకు ప్రకృతి అన్ని రకాలుగా దెబ్బతినడం వల్ల మన తెలివిగల మనుషులం అంతరించి పోతున్నమని అన్నారు అందుకే నావల్ల వీలైన కొంతవరకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటాలని.ప్లాస్టిక్ రాహిత సమంజం కోసం ఎ పంక్షన్ కు వెళ్లిన సంచిలో ఒక మొక్క.స్టీల్ ప్లేట్ స్టీల్ గ్లాస్ తీసుకొని అందులో వారు వడ్డించే అన్నం భుజించి తరువాత వారికి ఒక మొక్కను ఇచ్చి వచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి ఆచరించి వస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి రమేష్.కళాకారులు అజ్మీరా వేణు.రమేష్.వెంకట్రావు.తదితరలు పాల్గొన్నారు.

# శరీరత్వానికి మానసిక వికాసానికి స్కేటింగ్ ఎంతగానో దోహదపడుతుంది : కోచ్ కన్నా గౌడ్

**పోటీల్లో బంగారు పతకం సాధించిన రెండవ తరగతి అమ్మాయి పోస్తూ బ్లేస్సి ...**

బౌరంపేట్(మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా)...

జన సముద్రం న్యూస్




బౌరంపేట్ జిఆర్ఎస్ఏ ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ రోలింగ్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి కోచ్ శ్రీరామ్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల సందర్భంగా స్పీడ్ స్కేటింగ్ కోచ్ కన్నా గౌడ్ మాట్లాడుతూ శరీరత్వానికి మానసిక వికాసానికి స్కేటింగ్ ఎంతో దోహదపడుతుందని కావున ప్రధానంగా వివిధ స్కూల్స్ లో నేర్పించడం జరుగుతుందన్నారు. వివిధ రకాల స్కేటింగ్ ప్రో ఇన్ లైన్ స్కేటింగ్, క్వాడ్ స్కేటింగ్, రెగ్యులర్ ఇన్ లైన్స్ కేటింగ్, పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ స్కేటింగ్ టోర్నమెంట్లో అత్యధికంగా 400 మంది పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో సెంట్ మేరీ బెటాలియన్ కాన్వెంట్ విద్యాలయ హై స్కూల్ నాగారం విద్యార్థిని రెండవ తరగతి చదువుతున్న పోస్తూ బ్లేస్సి అండర్ 8 బంగారు పతాకాన్ని సాధించడం జరిగింది. కార్యక్రమంలో కోచ్ శ్రీరామ్, కోచ్ కన్నా గౌడ్ రోషన్ సింగ్, వి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా








**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 27

మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది.జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించారు. మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి.డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి.

# జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.27)



జనసముద్రం న్యూస్ భువనగిరి:- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించాలని,బోరబండ డివిజన్లోని క్లస్టర్ - 2 బూత్ నెంబర్ 333,322 లో స్వరాజ్ నగర్,బంజారా నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ స్థానిక బూత్ కమిటీ మెంబర్లు కుత్బుల్లాపూర్,భువనగిరి,నాయకులు ఉన్నారు.

# భువనగిరిలో నిర్వహిస్తున్న సాంస్కృతిక రంగ రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

**●-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ**

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.27)**

జనసముద్రం న్యూస్ భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగా కార్యకర్తలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సమావేశంను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.సోమవారం రోజున స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ " గోడపత్రిక " ను సంఘం బాధ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా



నర్సింహ మాట్లాడుతూ శ్రమజీవుల సేదము నుండి వారి యొక్క కష్టాలను మర్చిపోవడానికి ఆట,ఆట,మాట పుట్టుకొచ్చిందని అన్నారు.సమాజంలో జరుగుతున్న అనేక అన్యాయాల పైన,పాలకుల మోసాల పైన,పేదలకు భూమి దక్కాలన్న,కూలీ పెరగాలన్న వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఒక్కడి కావడానికి,పోరాడడానికి చేయడానికి అనేక రకాలైన పాటలు,నాటికలు,జానపద కళారూపాలు ఉపయోగపడ్డాయని అన్నారు.నేటి మనువాద సంస్కృతిని ఎదుర్కోవడానికి,పాలకుల మోసాలను మరింత అధ్యయనం చేసి వ్యవసాయ కూలీలను,పేదలను చైతన్యం చేయడానికి సాంస్కృతిక రంగం కీలకమని దానికోసం రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 31న భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ రంగంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగం కళాకారులు,రచయితలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య,కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**●పోషణ మాసం ముగింపు వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**జనసముద్రం న్యూస్,కరీంనగర్, అక్టోబర్ 27**

**నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని..**

ప్రజలకు పోషకాహారం ప్రాధాన్యతపై మరింత అవగాహన కల్పించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా



కేంద్రంలోని కళాభారతి లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు వేడుకలు నిర్వహించగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉండి పిల్లలు పోషకాహార లోపం బారిన పడకుండా చూసుకోవాలన్నారు. ఇందుకు తగ్గట్లు మనం తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలన్నారు.బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే చిన్నారులు శారీరకంగా మానసికంగా దృఢంగా మారుతారని పేర్కొన్నారు.ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే కేంద్రం 21 వేల కోట్లు చిన్నారుల సంక్షేమానికి కేటాయించినట్లు వివరించారు. జిల్లాలో 52,000 మంది లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధులు అందిస్తానని ప్రకటించారు. ఆయుష్మాన్ భారత్ కార్డు కింద ఐదు లక్షల రూపాయల వరకు వైద్యం పొందవచ్చన్నారు. అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను కేంద్ర మంత్రి

# ఉచితంగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ పంపిణీ

**మహబూబాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27**

మహబూబాబాద్ జిల్లా లో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ, ఉచిత బ్యూటీషియన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి ఆధ్వర్యంలో స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాట్లాడుతూ కో-ఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ మహిళలు నేర్చుకోవడానికి



ఆర్థికంగా లేని వాళ్లకు మా ప్రథమ్ సంస్థల నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నాము. అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఇలాంటి శిక్షణ శిబిరాలు ఇంకా ఎన్నో నిర్వహిస్తాం, అలాగే ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శిక్షణ పొందినటువంటి మహిళలకు బ్యూటిషన్, టైలరింగ్ సర్టిఫికెట్ ప్రథమ్ కమ్యూనిటీ హెడ్ సంతోష్ కుమార్ పకల్వార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇవ్వడం సంతోషిస్తున్నాము గా ఉందని అని అన్నారు. ఈ సందర్భంగా ప్రథమ్ కమ్యూనిటీ హెడ్ సంతోష్ కుమార్ పకల్వార్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా శిక్షణ పొందినటువంటి అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. మీరు ముందుకు వెళ్లి మంచి మంచి స్థాయిలో ఉండాలి. ఇంకా మీ మిత్రులు ఎవరైనా శిక్షణ కావాలి అనుకుంటే మాకు సంప్రదిస్తే, మంచి స్థాయిలో ఉద్యోగం చూపిస్తాము. రాష్ట్రంలో కాకుండా దేశవ్యాప్తంగా శిక్షణ పొందిన వారికి ఉద్యోగం కల్పిస్తున్నాం అని అన్నారు.

# జిల్లాలోని మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక

**●డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం అక్టోబర్( 27)**

జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల విరూపాక్షి గార్డెన్ లో A4 దుకాణాల వైన్ షాపుల కోసం డ్రా నిర్వహణ.

A4 దుకాణాల మద్యం దుకాణాల కోసం లాట్ల డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు. డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చెపట్టారు. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ మరియు జగిత్యాల జిల్లా





కలెక్టర్ ఆదేశాల మేరకు, దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల లోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్లో స్వీకరించబడ్డాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ

జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా, 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. 71 మద్యం దుకాణాలలో %SC% సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని వివరించారు.ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కోనరావుపేట ఎంపీడీఓగా స్నిగ్ధ పదవి బాధ్యతలు స్వీకరించారు.

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి అక్టోబర్ 27**





కోనరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంపీడీ ఎంపీడీఓగా స్నిగ్ధ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు ఇన్చార్జి ఎంపీడీఓగా ఉన్నా గూడా శంకర్ రెడ్డి నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు ఎంపీడీఓగా విధుల్లోకి చేరిన స్నిగ్ధకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు ఈ సందర్భంగా సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు మండల అభివృద్ధికి పరిపాలనలో పారదర్శక తకు కృషి చేస్తానని నూతన ఎంపీడీఓ స్నిగ్ధ ఈ సందర్భంగా పేర్కొన్నారు ఉద్యోగులు ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే తన లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపురంలో భారీ గంజాయి పట్టివేత - ఇద్దరు అరెస్ట్

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం అక్టోబర్ 27:**



ములుగు జిల్లా వెంకటాపురం పోలీసులు భారీగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. గోనపల్లి సమీపంలో జరిగిన దాడిలో 14,213 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, అక్టోబర్ 26వ తేదీ మధ్యాహ్నం గోప్య సమాచారంతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ , ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఒక వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా గంజాయి బస్తాలు బయటపడ్డాయి. నిందితులైన రామయ్య , రమణ లను అదుపులోకి తీసుకున్నారు. ఒడిశా నుంచి హైదరాబాద్, మహారాష్ట్ర ప్రాంతాలకు గంజాయి తరలిస్తున్నట్టు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసిన గంజాయి మార్కెట్ విలువ రూ.1.12 కోట్లుగా అంచనా. నిందితులపై NDPS చట్టం కింద కేసు నమోదు చేసి, మరికొందరి కోసం వెతుకులాట కొనసాగిస్తున్నట్టు వెంకటాపురం సీఐ తెలిపారు.

## నేడు జరిగే హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**-దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.27)**



జనసముద్రం న్యూస్ భువనగిరిలోని సుందరయ్య భవనంలో నేడు జరిగే ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.భువనగిరి పట్టణం మండలంలో ఉన్న హమాలి కార్మికుల అడ్డాల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని,ఏళ్ల తర బడిగా పనిచేస్తున్న రైస్ మిల్లు బజారు గోదాము లిక్కర్ తదితర హమాలి కార్మికులు పనిచేస్తున్నారని,కార్మిక చట్టాలైన సౌకర్యాలు కల్పించడం లేకుండా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రేట్లు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని,యాక్సిడెంట్లు జరిగితే యాజమాన్యాలు పట్టించుకోవడంలేదని,ప్రభుత్వాలు కార్మిక సంక్షేమం కోసం అన్ని సౌకర్యాలు చట్టాలు కల్పిస్తామని చెప్పిన నేటికీ ఏ సౌకర్యం కల్పించడం లేదని,హమాలి కార్మికులందరికీ కార్మిక చట్టాలు అమలు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని,గుర్తింపు కార్డులు యూనిఫామ్స్ ఇవ్వాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రమేష్,నరసింహ,ఐలయ్య,కొమురయ్య,నరసింహ,రవి,వెంకటేష్,నారాయణ,ఎల్లయ్య,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

**నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**ఏ.బి వేడుకల మందిరంలో ఏ 4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 27**





మహబూబాబాద్ జిల్లా లోమద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ దగ్గర ఉన్న ఏ.బి వేడుకల మందిరంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మొత్తం 61 దుకాణాలు ఉన్నాయని, సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1800 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వర్ రావు, బిక్షపతి %ఒ% అశోక్ మరియు ఎస్సై లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి అక్టోబర్ 27**




మెగా రక్తదాన శిబిరంలో ప్రజలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరుపోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం మంగళవారం రోజున ఉదయం 09:00 గంటలకు సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ప్రారంభం కానుందిపోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళిగా రక్తదానం ద్వారా ప్రాణదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ప్రజలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాగలరు.

## తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో చేయూత

**అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు పరికరాలు అందజేత**

**జనసముద్రం న్యూస్ అక్టోబర్:27**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిసర ప్రాంత గ్రామాల అంగన్వాడీ కేంద్రాల విద్యార్థులకు పలకలు మ్యాట్లు కార్పెట్లు ప్లాస్టిక్ కుర్చీలు సుజాత నగర్ ప్రభుత్వ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 1969-70 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులచే ఈ కార్యక్రమం చేయనున్నారు బుధవారం 29-10-2025 ఉదయం 10:00 గం:ల నుండి సుజాతనగర్ CPM ఆఫీసు వేదికగా నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి సుజాతనగర్ ముఖ్య అతిథి ఐ ఎ ఎస్ ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ అతిథులు dwo స్వర్ణలత లెనినా cdpo పద్మశ్రీకార్యక్రమ నిర్వాహకులుడాక్టర్ పోటు రాఘవరావు గౌరవ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు అధ్యక్షులు యు తిరుపతి రెడ్డి సెక్రటరీ పూర్వ విద్యార్థుల సంఘం తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు

## కౌకూర్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28

కౌకూర్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రాధాన్యం ప్రశాంత్ విహార్, ప్రియదర్శిని ఎంక్లేవ్‌లలో రూ.81.8 లక్షల సి.సి. రోడ్ల పనుల ప్రారంభం కౌకూర్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ముందుండి కృషి చేస్తున్నారు. కౌకూర్ పరిధిలోని ప్రశాంత్ విహార్ కాలనీలో రూ.40 లక్షలతో, అలాగే ప్రియదర్శిని ఎంక్లేవ్‌లో రూ.41.8 లక్షల వ్యయంతో సి.సి. రోడ్ల పనులను 133వ డివిజన్ కార్పొరేటర్ జితేందర్నాథ్ ప్రారంభించారు.

సుమారు ఆరు నెలల క్రితం, ప్రశాంత్ విహార్ వాసులు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు సోషల్ యాక్టివిస్ట్ తుడిమేళ్ల మల్లికార్జున్ ని కలిసి వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం, నీరు నిలవడం వంటి సమస్యలను వివరించారు. వెంటనే మల్లికార్జున్ పలు మార్లు కాలనీని పర్యటించి, పూర్తి



ఆక్యుపెన్సీ ఉన్న వీధులను గుర్తించి, ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లారు.

వెంటనే స్పందించిన మైనంపల్లి హనుమంతరావు, జోనల్ కమిషనర్‌తో వ్యక్తిగతంగా మాట్లాడి పనులకు ఆమోదం పొందేలా చర్యలు తీసుకున్నారు.

సి.సి. రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అభివృద్ధి పట్ల కృషి చేస్తున్న మైనంపల్లి హనుమంతరావుకి కృతజ్ఞతలుతెలిపారు.తరువాత తుడిమేళ్ల మల్లికార్జున్ కాలనీ వాసులతో కలిసి ఆర్మీ లైన్ గుండా ప్రవహించే వర్షపు నీటి మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, ముందుగా రైన్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మించడం అవసరమని సూచించారు. ఈ అంశంపై కూడా పలు మార్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో జోనల్ కమిషనర్‌తో చర్చలు జరిగాయని, అలాగే ఎస్.సి. చెన్నా రెడ్డి స్వయంగా వచ్చి పరిస్థితులను పరిశీలించారని తెలిపారు.ప్రశాంత్ విహార్ కాలనీలో అభివృద్ధి పనుల పట్ల తాను ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని మల్లికార్జున్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గురునాథం, తివారి, రాజేంద్ర కుమార్, రామకృష్ణ, సుభేదార్ యాదవ్, వేణుగోపాల్, రవీంద్ర జైన్, జగదీశ్, పి.కె.పాత్ర, కాశీ బాబు, రాజేష్, సమ్రాట్, సాయి, లక్ష్మీకాంత్, వెంకయ్య గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లి మల్లేష్, సయ్యద్ అస్లాం, కౌశల్ యాదవ్, శ్రీశైలం, ఆసిఫుల్లా ఖాన్, శివరాజ్, ఆర్.నరసింహ, నాగరాజు, బిక్షపతి, నక్క శివ, చందు, శ్రీకాంత్, హేమంత్, రాజు, సాయి, రాకేష్, సాదిక్, సలీమ్, ఆమీర్, వజాహాద్, రాజ్‌కుమార్, విజయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల అక్టోబర్ 27 జన సముద్రం జిల్లా ప్రతినిధి

తనిఖీ సందర్భంగా ఎస్పీ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు.

ఎస్పీ మాట్లాడుతూ .. ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలి. ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టింది. ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలి అని సూచించారు.అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం



పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.

ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%వా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.

అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.

తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల, మెట్ పల్లి సి.ఐ సురేష్,అనిల్ కుమార్, ఎస్సై లు చిరంజీవి, రామచందర్, శ్రీధర్ రెడ్డి, నవీన్, కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవభారత్ కంపెనీ యయాతి హైబ్రిడ్ మొక్కజొన్న సీడ్స్ రకం వారి క్షేత్ర స్థాయి ప్రదర్శన.

**నవభారత్ కంపెనీ అంటేనే రైతులకు నమ్మకం.**

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27

కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం ఊరుకొండ పేట జిలేళ్ళ గుండ్లకుంటపల్లి నర్సంపల్లి గ్రామం లో నవభారత్ కంపెనీ యయాతి మొక్కజొన్న హైబ్రిడ్ సీడ్స్ రకం వారు క్షేత్రస్థాయి ప్రదర్శన చేశారు. నర్సంపల్లి గ్రామానికి చెందిన గుమ్మకొండ నిరంజన్ అనే రైతు నాలుగు ఎకరాల పోలంలో నవభారత్ కంపెనీ వారి



యయాతి సీడ్ హైబ్రిడ్ మొక్కజొన్న రకం సాగు చేశాడు. మొక్కజొన్న సాగు లోనూ వచ్చే దిగుబడుల గురించి సేల్స్ ఆఫీసర్ ముత్యాల రమేష్ చుట్టుపక్కల రైతులకు తగు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ నవభారత్ కంపెనీ యయాతి హైబ్రిడ్ మొక్కజొన్న సీడ్స్ విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు పొందడమే కాకుండా కీటక నాషణాల నుండి తట్టుకొని చాలా మంచి దిగుబడులను ఇస్తుంది అని తెలిపారు. ఈ రకం విత్తనాలు వాడడం వల్ల రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు పొందుతారని సూచించారు. ప్రతి ఒక్క రైతు నవభారత్ కంపెనీ యయాతి హైబ్రిడ్ మొక్కజొన్న సీడ్స్ రకం కంపెనీ విత్తనాలు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్చలకు రాలేకనే బూటకపు అరెస్టులు

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం
- బి ఆర్ ఎస్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27



చర్చకు రావాలని చెప్పి, రాకుండా ముఖం చాటేశారు.చర్చకు వచ్చే దమ్ము లేక మా కొప్పుల ఈశ్వర్ ని అరెస్ట్ చేశారు.ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం ఉంటే కేటీఆర్, హరీష్ రావు మీద సూటిగా మాట్లాడాలిఅంతేగానీ చిల్లర గాళ్లతో చిల్లర మాటలు మాట్లాడించడం కాదు. .చర్చకు రమ్మంటే సీఎం, మంత్రులు ముఖం చాటేయడం సిగ్గుచేటు. క్యాబినెట్లో ఒక్క మంత్రి కూడా ముఖ్యమంత్రి తరపున చర్చకు రాకపోవడం, సీఎం కు బాసటగా నిలవకపోవడం శోచనీయం. చెప్పుకోవడానికి చేసిందేం లేక.. ఒక దళిత మంత్రిని ముందు పెట్టి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. హరీష్ రావు పై విమర్శలు చేయడం అంటే ఆకాశం మీద ఉమ్మేయడమే పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు ఉన్నది అడ్లూరి లక్ష్మణ్ పరిస్థితి.నిన్న ఒక మంత్రి దున్నపోతు అంటే కనీసం సోయి లేదు.నీ గురించి నువ్వు ఫైట్ చేసుకోలేవు. నీ ఆత్మగౌరవం మీద దెబ్బ కొడితే రోషం లేదు. కానీ ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతున్నావు. అసలు స్టువర్టుపురం దొంగలు మీరే కదా.మీ కంటే పెద్ద దొంగ ఎవడుంటడు.ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్ గా దొరికిండు.దండుపాళెం బ్యాచ్ అన్న మాట పర్ఫెక్ట్ గా మీకు సూట్ అవ్వుద్ది.ఇప్పటికైనా బుద్ది మార్చుకొని పాలన మీద దృష్టి పెట్టండి .జాడి గంగాధర్ భారత రాష్ట్ర సమితి మంచిర్యాల జిల్లా కార్యదర్శి

## ఏ వి బి పురం వెల్ఫేర్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా పెద్దింటి సింహాద్రి

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 28



కూకట్పల్లి నియోజకవర్గం 121 కూకట్పల్లి డివిజన్ లోని ఏ వి బి పురం వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా పెద్దింటి సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా కలమట వెంకట్రావు విజయం పొందారు. వారు టీ పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలువగా ఏ వి బి పురం వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందిన వారిని అభినందిస్తూ వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి నాగిరెడ్డి, మేకల రమేష్, లక్ష్మయ్య, గోవిండ్, ఏవీబీపురం వాసులు ఫల్గుణరావు, చంద్రావు లక్ష్మణరావు పి వెంకట్రావు ఎస్ వెంకట్రావు ఎల్లారకేష్ కే రాము టి ప్రసాద్ ఎస్ జయ రావు పి పాపారావు ఆర్ కుమార్ యు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జూపల్లి కృష్ణారావుతో గొట్టిముక్కల జశ్వంత్ రావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 28



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకట్ రామిరెడ్డి చైర్మన్ అస్మిత్ రెడ్డి , దేశాల్ మిత్రమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, మహిళలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతానికి హాజరైన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.27)



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన తుమ్మల గోపాల్ రెడ్డి స్వగృహంనందు నిర్వహించిన శ్రీ సత్యనారయణ స్వామి వ్రతం వేడుకకు హజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించిన యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం మాజీ చైర్మన్,బీబీనగర్ మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ వేడుకలో బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28



ఈరోజు డైనమిక్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు శ్రీనగర్ కాలనీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 304 బూత్‌లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేయడం జరిగిందంటూ మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, తెలిపారు. ఈ కార్యక్రమంలో తుపాకుల కోటేశ్వర్,కె. శ్రీధర్ గోల్డ్,ఎం. నవీన్,రాజు గౌడ్,ఇబ్రహీం,చంద్రశేఖర్
యేసు, మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28



మల్కాజిగిరి: నేరేడ్మెట్ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నేరేడ్మెట్ పోలీసులు , నేరేడ్మిట్ లోని భగత్ సింగ్ కాలనీలో లి అవసరం అనిపించిందిలికార్యక్రమం నిర్వహించడం జరిగినది. కాలనీలోని ప్రజల అవసరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ కాలనీ ప్రెసిడెంట్ మరియు ఎమ్మార్పీఎఫ్ లీడర్ రామచందర్ హాజరు కావడం జరిగింది.

# దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 ఏళ్ల వేడుకలు - విద్యార్థులకు ఓపెన్ హౌస్



.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం

జన సముద్రం న్యూస్ అక్టోబర్.27 నల్గొండ జిల్లా. దేవరకొండ

దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ మౌనిక హాజరయ్యారు. ఓపెన్ హౌస్ సందర్భంగా పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, వివిధ విభాగాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి వివరించారు.విద్యార్థులకు పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్, లాకప్, రికార్డు రూమ్, ఆయుధాగారం వంటి ముఖ్యమైన విభాగాలను చూపించారు. పోలీస్ అధికారులు తమ విధులు, బాధ్యతలను గురించి విద్యార్థులకు తెలియజేశారు.

ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ, విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన కల్పించడం, పోలీసులకు ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెంపొందించడంలో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. ప్రజల రక్షణలో పోలీసుల పాత్రను, ముఖ్యంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.

విద్యార్థులు ఉత్సాహంగా వివిధ విభాగాలను సందర్శించి, తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి పట్టణం లో నవంబర్ 2వ తేదీ నుండి జరిగే ఉర్సు ఉత్సవాలకు,అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనీ అధికా రులను,ఆదేశించిన ఎమ్మెల్యే, కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మరియు మాజీ మున్సిపల్,చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మైనారిటీ నాయకులతో కలిసి సోమవారం జమాలే,బహార్ దర్గా లో నిర్వహించే ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మైనారిటీ,నాయకులు మాట్లాడుతూ దర్గా లో ని బావిలో బ్లీచింగ్ పౌడర్ వేసి నీటిని శుద్ధి చేయాలనీ అన్నారు.అదే విధంగా శానిటేషన్



పనులు నిర్వహించాలని వీధి దీపాలు, మరియు,ఎల్ ఈ డి లైట్ లు వేయాలని కోరారు.అలాగే పట్టణం లోని ఎక్కడెక్కడ ఉర్సు ఉత్సవాలు జరుగు తాయో భక్తులకు,ఇబ్బంది కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని కోరారు.పూర్తి చేయాలనీ కమిషనర్ ని చైర్మన్ ని కోరారు.సానుకూలంగా స్పందించిన,అధికారులు ఎమ్మెల్యే



ఆదేశానుసారం పట్టణం లో వివిధ దర్గాల వద్ద నిర్వహించే ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ షరీఫ్ ఎండీ మజహార్ఎండీ ఆబెద్ అలీ ఎండీ లయీక్ అహ్మద్ ఎండీ,ఏజాస్ ఎండీ రహీం మజీద్,ఎండీ సిరాజ్,ఎండీ అఫ్రోజ్,తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో భారీ విజయం దిశగా బీజేపీ





- ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బరిలో నిలవాలి
- మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం రావాలి
- రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీదే ప్రభుత్వం
- జన్నారం మండలంలో బీజేపీ కి బ్రహ్మ రథం పట్టిన ప్రజలు
- బీజేపీ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27**
ఆదివారం రోజున జన్నారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మొదటిసారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులైన సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో విచ్చేసిన రఘున్న కి ఘన స్వాగతం పలికారు మండల బిజెపి శ్రేణులు.జన్నారం పొనకల్ బస్టాండ్ పరిధి నుంచి జ్యోతి గార్డెన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లారు.అనంతరం జ్యోతి గార్డెన్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మరియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్,మంచిర్యాల మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు ముకేష్ గౌడ్ హాజరవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పెద్దలు మాట్లాడుతూ కుటుంబ పాలన అలాగే మన రాష్ట్రంలో ఉన్న పార్టీలు కూడా ఇప్పుడు ఏదైతే ఉందో కుటుంబం ఎవరైతే భారతీయ జనతా పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. భాజపా రాష్ట్ర ఉపాధ్యాయులలు రఘున్న ఎంతో ఉన్నత స్థితిలో ఉండి అమెరికాలో మంచి లైఫ్ గడుపుతున్న తరుణంలో ఆయన అన్ని వదిలేసి నేను నా పుట్టిన దేశం కోసం నేను ఏదైనా సేవ చేయాలి,నేను ఇక్కడ ఉంటే నా ఒక్కడినే నేను సంపాదించుకొని నా భార్య పిల్లలు నా కుటుంబం హాయిగా ఉంటది కానీ నన్ను ఇప్పుడు కన్నా నా మాతృ భూమికి నా వంతుగా కృషి చేయాలని అక్కడ లక్షలాది రూపాయలు ఆయన ఉద్యోగాన్ని వదిలేసి మంచిర్యాలకు వచ్చేసి కష్టపడి యొక్క ఈ యొక్క స్థానానికి వచ్చారంటే ఆయన ఎంత కష్టపడ్డాడో మనందరం అర్థం చేసుకోవాలి..2000 ఓట్లు మూడువేల ఓట్ల నుంచి మొదలైన ప్రస్థానం ముందు మనం చూస్తే 60 వేల దాకా పోయింది.అంటే వారి కృషి ఎంత ఉందో చూసుకోవాలి రఘునాథ్ ఈరోజు భారతీయ జనతా పార్టీకి ఓటర్లు చాలా అనుకూలంగా ఉన్నారు కానీ మనం ఆ ఓటర్లను మలుచుకునే విధానం మన పైన ఉంది.మనందరం చాలా కష్టపడాలి మీరు ఎవరు నాయకులు చాలామంది ఇప్పటివరకు మనం అధికారంలోకి రాలేదు ఎందుకంటే చాలా కష్టపడుతున్నారనీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు...

**రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లి...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే నంబర్ వన్





లీడర్ గా ఉన్న మన ప్రియతమ నాయకులు రమేష్ రాథోడ్ గత సంవత్సరము వారు చనిపోయిన విషయం మనకు అందరికీ తెలుసు ముందు రమేష్ రాథోడ్ కి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ ఈ ప్రాంతంలో ఎప్పుడు వచ్చినా కూడా జన్నారం మంచిర్యాల జిల్లాలోనే ఉండే మొన్నటివరకు సంస్థాగతంగా కూడా మంచిర్యాల జిల్లాలోనే ఉండే మేము ఈ ప్రాంతంలో ఎప్పుడు వచ్చినా జన్నారం వస్తున్నాం అంటే మొట్టమొదట ఫోన్ చేసేదే రమేష్ రాథోడ్ ఫోన్ చేసి రమేష్ అన్న జన్నారంకు వస్తున్నము అని ఆయన్ని స్మరించుకున్నారు.దాదాపు ఒక మూడు సంవత్సరాలు వారితోటి కలిసి అనేక కార్యక్రమాల్లో ఈ జన్నారం ప్రాంతంలో పాల్గొంటుంటే వారిని గుర్తుతెచ్చుకుంటాం.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన జన్నారం మండల బిజెపి కార్యకర్తలు అందరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు. ఎందుకంటే ఈజీ కాదు ఈ కార్యక్రమం చేయడం.ఆదివారం నాడు పెళ్లిళ్లు ఉన్న రోజు మండలాధ్యక్షులు మధు,శంకరన్న ఇక్కడ ఉన్న కార్యకర్తలందరూ ఇక్కడికి వచ్చిన ప్రతి గ్రామం నుంచి వచ్చిన కార్యకర్తలకు అందరికి కూడా మీరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఒక మంచి ఈ కార్యక్రమం తోటి అనిపించింది రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో జడ్పిటిసి కచ్చితంగా భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని నమ్మకం తనకు ఉందని తెలిపారు.ఎందుకంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలందరూ కూడా ఈ మండలంలో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తారని చాలా భరోసా తనకున్నదని అన్నారు.ఎన్నికల్లో తొందరలోనే ఉంటాయి కూడా చట్టం తీసుకొచ్చారు ఇవన్నీ చూస్తుంటే నవంబర్ మొదటి వారంలో నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్ వస్తుందని,నవంబర్ చివరికి ఎంపిటిసి ఎన్నికలు ఉంటాయి ఒక పది రోజుల గ్యాప్ తోటి సర్పంచ్ ఎన్నికలు మున్సిపల్ ఎన్నికలు కూడా పెట్టేస్తారు ఈ ప్రభుత్వం రెడీ అయింది కనుక మనమందరం కూడా బిజెపి కార్యకర్తలు చెప్పండి ఎంపిటిసి, జెడ్పిటిసి సర్పంచులు ప్రతిదీ పోటీ చేయాలి ప్రజలందరూ కూడా ఇక్కడ ఈ జన్నారంలో మనం ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా వాతావరణం ఖానాపూర్ అసెంబ్లీల మంచి వాతావరణం ఉండదు. మార్పు అందరు కోరుకుంటున్నారు.ఎమ్మెల్యే చేయాలన్న ఈ ప్రాంతం నుంచి అందరి గెలవాలన్నా ముఖ్యంగా తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలి అంటే, స్థానిక సంస్థ ఎన్నికల గెలుస్తేనే మన భాజపా అధికారం లోకి కనుక స్థానిక సంస్థ ఎన్నికలు గెలవడం చాలా ముఖ్యం.ఎక్కడ ప్రచారంలో తిరగమంటే తిరుగుతారు.కానీ మీరందరూ కూడా అభ్యర్థులు ఎవరి కొరకు వెయిట్ చేయకూడదు ఎందుకంటే సమయం ఎక్కువ ఉండదు.ఒకసారి నోటిఫికేషన్ వచ్చినంక మొన్న మీరు షెడ్యూల్ చూసి నామినేషన్ చూడండికనుక అందరు పోటీ చేయాల్సిందే ప్రతి ఒక్కరు పోటీ చేయాల్సిందే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలవాల్సిందే క్లోజ్ చేసేస్తా. ఈరోజు ఈ సన్మాన కార్యక్రమం నాకు కాదు గుర్తింపు ఈ సన్మాన కార్యక్రమం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత 40 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ప్రతి బీజేపీ కార్యకర్తయి ఎందుకంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మనం నాలుగు ఎమ్మెల్యేలు గెలవడం ఎంపీ గెలవడం కొన్ని నియోజకవర్గాలలో కొన్ని ఓట్లతోటే ఓడిపోవడం ఇవన్నీ కూడా పార్టీ గుర్తించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలందరూ కూడా బిజెపి వైపు చూస్తుంద్రు అక్కడ కార్యకర్తలు అందరూ కూడా చాలా కష్టపడుతూ కార్యకర్తలు అందరు కూడా బాగా పనిచేస్తుందని పార్టీ గుర్తించి ఈ రోజు నాకు ఈ బాధ్యత ఇచ్చింది ఇది నాకు ఇచ్చిన బాధ్యత వచ్చిందంటే దానికి కారణము ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న బిజెపి కార్యకర్తలే కారణం ఎందుకంటే ఎన్నో సంవత్సరాల నుంచి చాలామంది సీనియర్ కార్యకర్తలు పార్టీని గెలిపించాలని ఎన్నో సంవత్సరాల నుంచి గిరిజన ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాలలో ప్రాంతాలలో కార్యకర్తలు గుర్తింపుగా భావిస్తున్నాను ఇంతకు ముందు రితేష్ అన్న చెప్పినట్టు రాష్ట్ర పార్టీకి ఇక్కడి నుంచి ఏ సమస్య ఉన్న ఇక్కడ సమస్యల మీద కావచ్చు ప్రతి విషయాన్ని రాష్ట్ర పార్టీకి తీసుకుపోయే బాధ్యత నాదని భరోసా ఇచ్చారు.మీకు పూర్తిగా అండగా ఉంటాము.రెవెన్యూ జిల్లా పరంగా ఇది మంచిర్యాల జిల్లాలకు వస్తది రెవెన్యూ పరంగా ఏదైనా పోలీస్ సమస్యలున్న డిసిపి,ఏసిపి కలెక్టర్ ఆఫీస్ కి సంబంధించిన ఏ అవసరాలు ఉన్నా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకన్న మీకు అందరికీ అండగా ఉంటారు.మేమందరం మీకు అండగా ఉండటామని,రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరేసే లక్ష్యంగా పెట్టుకోవలని ఆయన అన్నారు

**పాల్వాయి హరీష్ మాట్లాడుతూ...**

కార్యక్రమాలన్నీ వదిలేసి పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రెండు మూడు రోజుల క్రితం సెక్రెటరీ ఫైనల్ డిపార్ట్మెంట్ పని ఉంటే లిఫ్ట్ వెళ్తా ఉంటే ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంది అని అడిగితే మేము ఎమ్మెల్యేగా ఎందుకు గెలిచామా కూడా మాకు గ్రూప్ పోయినా బాగుండు అని ఆలోచనలో ఉన్నామని వారన్నారని ఆయన తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పోటీ చేయాలని కొంతమంది ఇబ్బంది అవుతుంది పోటీ చేయడానికి వెనుక ముందు ఆలోచిస్తుంటారు కానీ మీరు నాయకులుగా ఎదగడానికి ఒక మంచి స్థానం ఏర్పాటు అవుతుందని అన్నారు. ఆర్మూర్ నుంచి మంచి మంజూరు చేసినట్లే నేను అసెంబ్లీలో చాలా సందర్భాల్లో మాట్లాడిన మీరందరూ మనకు ఆశీర్వాదం నుంచి లేకపోతే మంచిర్యాల వరకు జాతీయ రహదారి ఎందుకని మంజుల హైదరాబాద్ పోవడానికి మూడున్నర నాలుగు గంటలకు సమయం పడుతుంది అని లేవని తిను కేంద్ర మంత్రి వచ్చినప్పుడు కూడా ఇక్కడి భాజపా కార్యకర్తలు రావడం జరిగింది. నవంబర్ 5 రోజు నామినేషన్ సేకరించి నిరాకలలోపు పూర్తిగా సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు జరిగే అవకాశం ఉంది కాబట్టి భాజపా కార్యకర్తలు అందరూ నాయకులు ప్రతి ఒక్కరూ పోటీలో నిలవడానికి ప్రయత్నం చేయండని తెలిపారు.సమావేశ అనంతరం మండల అధ్యక్షల ఆధ్వర్యంలో అన్ని మండలాల అధ్యక్షులు ఎస్టి మోర్చా ఎస్సీ మోర్చా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రఘునాథ్ ఎర్రబెల్లి గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, జిల్లా నాయకులు కొంతం శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు రమేష్ గౌడ్,జగన్,దేవేందర్, రాష్ట్ర నాయకులు పవన్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బోడ తిరుపతి, ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్, బీజేవైఎం మండల అధ్యక్షులు రమేష్, కడెం, దస్తురాబాద్, ఖానాపూర్, ఖానాపూర్ రూరల్ ఆయా మండలాల అధ్యక్షులు జన్నారం మండల బిజెపి కార్యకర్తలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వెంకటరెడ్డి వరి ధాన్య కొనుగోలు పత్తి కొనుగోలు రైతు సమస్యలు అధికారులతో సమీక్ష సమావేశం...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో వరిధాన్యం సేకరణ, పత్తి కొనుగోలు, రైతుల సమస్యల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ**
రైతుల పంటలకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, వర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.రైతుల కష్టానికి తగిన ఫలితం అందేలా ప్రతి రైతు ధాన్యం, పత్తి ప్రభుత్వ ఆధ్వర్యంలో సకాలంలో కొనుగోలు అవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఆర్ అండ్ బి సినీగ్రఫీ మంత్రి శాఖ కోమటిరెడ్డి వెంకటరెడ్డిస్పష్టం చేశారు.

## ఆవుల కళేబరాలు తరలిస్తున్న వాహనాలు తరచుగా వెళ్తున్నాయి

### వారిని పట్టుకుని శిక్షించాలని కలెక్టర్ వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు...

### గోవులను రక్షించండి గోమాతను కాపాడండి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది విషయం మన యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో ఆవుల కళేబరాలు తరలిస్తున్న వాహనాలు తరచుగా వెళ్తున్నాయి ఈ వాహనాలు ఉదయం మరియు రాత్రి వేళల్లో ఎక్కువగా సంచరిస్తూ దుర్వాసనతో



పాటు పర్యావరణ కాలుష్యాన్ని కలిగిస్తున్నాయి ముఖ్యంగా పోలీసు శాఖ పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ వాహనాలు నియంత్రణ లేకుండా తిరుగుతున్నాయి వెంటనే గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని మేము కోరుకుంటున్నామని ఈ పరిస్థితి ప్రజా ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తూ భక్తుల మనోభావాలను కూడా దెబ్బతీస్తుందని అందువల్ల ఈ అంశంపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది ఇలాంటి వాహనాలపై పోలీసుల పర్యవేక్షణ బలోపేతం చేయాలని చట్ట విరుద్ధంగా మాంసం లేదా కళేబరాలను తరలించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టడం వంటి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురీ అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,జిల్లా కోశాధికారి సోమనర్సయ్య , పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మంగు నర్సింహ రావు, ఆకుతోట రామకృష్ణ, దయ్యాలు కుమార్, కొల్లుజు శ్రవణ్ , కనుకుంట్ల రమేష్,కట్టామోజు ఉష కిరణ్, పాల్గొనడం జరిగింది

## తక్షణమే రైతుల నుండి ధాన్యం సేకరణ చేయాలి

### -రైతు రుణమాఫీ సాధన సమితి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.27)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్: -రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి ఘట్కేసర్ మండల పరిధిలోని రైతులను కలిసి ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిరహించిన రైతు రుణమాఫీ సాధన సమితి సభ్యులు.రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ధాన్యం సేకరణ చేయని రాష్ట్ర ప్రభుత్వం రేపు మాపు అని కాలయాపన చేస్తు కాలం గడుపుతోందని,తక్షణమే



రైతుల నుండి ధాన్యం సేకరణ చేయాలని రైతు రుణమాఫీ సాధన సమితి ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రైతులకు మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఘట్కేసర్ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,రైతు సమితి కన్వినర్ శంకరప్ప,సంజీవ రెడ్డి,జైపాల్ రెడ్డి,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోనకుర్తి సాయి కృష్ణ



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 27**
తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోనకుర్తి సాయి కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు , ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ లు నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ బీసీ ఫెడరేషన్ కులాల సమితి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ సంస్కరణ దినోత్సవం

### పోలీస్ అమరవీరులకు ఘన నివాళు లర్పించిన ఎస్ హెచ్ ఓ బాలస్వామి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.27)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘట్కేసర్ ఎస్ హెచ్ ఓ బాలస్వామి ఆధ్వర్యంలో ఘట్కేసర్ మెయిన్ బస్టాండ్ నుంచి శివారెడ్డి గూడ వరకు పోలీసులు,విద్యార్థులు సోమవారం రోజు మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఘట్కేసర్ పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ ఈ సైకిల్ ర్యాలీని నిర్వహించారు.

## రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ టీం కెప్టెన్ గా నిఖిల్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.27)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ మర్పల్లిగూడకు చెందిన చిలుకూరు నిఖిల్ తెలంగాణ టెన్నిస్ వాలీబాల్ జట్టు కెప్టెన్ గా ఎంపికయ్యారు.దీంతో ఆయన నవంబర్ 14వ తేదీ నుండి 16 వరకు న్యూఢిల్లీలో జరగనున్న 27వ సీనియర్ జాతీయ టెన్నిస్ వాలీబాల్ చాంపియన్ షిప్ లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.జట్టుకు వివిధ జిల్లాల నుండి పదిమంది క్రీడాకారులను ఎంపిక చేయగా,నిఖిల్ కెప్టెన్ గా వ్యవహరిస్తారని తెలంగాణ టెన్నిస్ వాలీబాల్ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఏ బాలరాజు,కార్యదర్శి శివ శంకర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు కోచ్లు ఎర్రోళ్ల శ్రీనివాస్,శ్రీధర్,గూడెపు మహేందర్ గ్రామస్తులు అఖిల్ ను

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,అక్టోబర్ 28.2025



## స్కాలర్షిప్ ల పేరిట విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

# టీవీ వైయస్ రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 27**

స్కాలర్ షిప్ ల పేరిట విద్యా ను వ్యాపారం చేస్తున్న ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం గడవకముందే పదవ తరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ ల పేరిట ఎరవేసి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని అతను మండిపడ్డారు. ముందు తమ కళాశాలలో అడ్మిషన్ పొందితే రాయితీ ఇస్తామని చెప్పి విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అతడు మండిపడ్డాడు. ఈ తతంగం అంతా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న ఇంటర్మీడియట్ జిల్లా అధికారులు స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు. ఈ వ్యవహారం చూస్తూ ఉంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలల ను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ వేతనాలు తీసుకుంటూ ప్రైవేట్ విద్యా సంస్థలకుకొమ్ము కాస్తున్నారని అతడు మండిపడ్డాడు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అలాంటి కళాశాలపై చర్యలు తీసుకుపోతే తీవ్ర ఆందోళనకార్యక్రమాలుచేపడతామని హెచ్చరించారు

# మెంతా తుఫాను పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : యార్లగడ్డ

**గన్నవరం, అక్టోబర్ 27 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

కోస్తా తీరాన్ని తాకనున్న అతి తీవ్ర తుఫాను మెంత నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు.

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కుమారుడి బారసాల కార్యక్రమానికి హాజరయ్యేందుకు న్యూఢిల్లీ వెళ్లిన ఆయన సోమవారం ఉదయం తుఫాను ముందస్తు ఏర్పాట్లపై అధికారులకు ఫోన్లో పలు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తీవ్ర తుఫాను కారణంగా పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దన్నారు. ప్రభుత్వం అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుందని అన్ని మండల కేంద్రాల్లో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఏదైనా విపత్తు ఎదురైతే వెంటనే స్పందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. సోమవారం నుండి మూడు రోజులపాటు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని, కూరగాయలు, పాలు, నిత్యావసర సరుకులు, అత్యవసర మందులు కొనుగోలు చేసుకోవాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పునరావాస శిబిరాలకు తరలి వెళ్లాలని సూచించారు.

వర్షాలు పడుతున్నప్పుడు పిడుగులు పడే ప్రమాదం ఉందని చెట్ల కిందకి వెళ్ళవద్దని సూచించారు.

తుఫాన్ నష్ట నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.



నియోజకవర్గంలోని అధికారులు ఎప్పటికప్పుడు తుఫాన్ సమాచారాన్ని ఉన్నతాధికారులకు, తనకు తెలియజేయాలని యార్లగడ్డ కోరారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 12వ రోజు అన్నదానం సందర్భంగా కర్రి సత్యనారాయణ రెడ్డి శ్రీమతి అచ్చియమ్మ దంపతులు చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం





**జనసముద్రంన్యూస్:బిక్కవోలు ,అక్టోబర్:27**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.12వరోజు అన్నదానం సందర్భంగా కర్రి సత్యనారాయణరెడ్డి శ్రీమతి అచ్చియమ్మ దంపతులు వారి కుమారుడు.కర్రి అచ్చిరెడ్డి(పెద్ద అచ్చిరెడ్డి) శ్రీమతి జ్యోతి దంపతులు వారి మనమరాలు కర్రి అనుషా, వారి మనవడు కర్రి సంపత్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు, స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 125 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య దూరం

## బలభద్రపురంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి.

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు అక్టోబర్:27**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం. బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య ,విద్యను, ఉచిత వైద్య సేవలను దూరం చేసే కుట్ర కూటమి ప్రభుత్వ పాలనలోజరుగుతోందనిఅనపర్తిమాజీశాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం బిక్కవోలు మండలంలోని బలభద్రపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి సంతకాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యానికి భరోసా లేదని అన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రుల్లో వైద్య సేవలందక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ పెద్దలు కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.



గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని,వాటిలో ఐదు కళాశాలల నిర్మాణం పూర్తయ్యి ప్రస్తుతం తరగతులు జరుగుతున్నాయని తెలిపారు.

మిగతా కళాశాలల భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, కూటమి ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తోందని ప్రజలకు వివరించారు.విజనరీగా చెప్పుకునే చంద్రబాబు తన పాలనలో రాష్ట్రానికి ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా తీసుకురాకపోగా జగన్ తీసుకువచ్చిన కళాశాలలను తన మనుషులకు కట్టబెడుతున్నారని తెలిపారు.

రాష్ట్రంలోఇప్పటికేఆరోగ్యశ్రీసేవలునిలిచిపోయాయని ,అయినాముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి) (బిక్కవోలు మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్), బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ),గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి,ఎంపీటీసీమేడపాటిఆనందరెడ్డి,మాజీ శాప్ డైరెక్టర్ గుబ్బల అలేఖ్యలాజర్ బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు తేతలి శ్రీనివాసరెడ్డి, కోనాల రామకృష్ణారెడ్డి కర్రి దుర్గారెడ్డి, కర్రి అచ్చిరెడ్డి (నాలుగో వార్డ్ నెంబర్), ద్వారంపూడి చైతన్య బుల్లి స్వామి రెడ్డి,వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ఆపదలో ఉన్న ప్రజలుకు సహాయం గా ఉండాలి అని పిలుపునిచ్చిన అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:27**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అనపర్తి నియోజికవర్గం 4 మండలాల్లోను తీవ్ర తుపాన్ కారణంగా వైస్సార్సీపీ పార్టీ నాయకులకు, మరియు కార్యకర్తలు కు ఆదేశాలు జారీచేశారు. ప్రతి గ్రామంలోను ఆపదలో ఉన్న ప్రజలు అందరికి సహాయ సహకారాలు అందజేయాలని.అందుకు మీరు అందరూ పూర్తి సన్నద్ధతతో ఉండాలని. ప్రజలు అందరు సురక్షితప్రాంతాల్లో ఉండాలని. ఈ తుపాన్ సమయంలో అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దు అని.ముఖ్యంగా కరెంట్ స్తంభాలు, చెట్లు,వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దు అనిప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే పశువులను కూడా సురక్షిత ప్రాంతాలుకు తరిలించాలిఅనివాటికి కావలిసిన గ్రాసాలునుకుడా ముందిగానేఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు.

# కార్తీక సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా

## ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి



**జనసముద్రం న్యూస్, 27 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ పశు పతినాథ్ దేవస్థానం (శివాలయం)లో కార్తీకమాస సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

అనంతరం శ్రీ పశుపతినాథ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకాలు, సామూహిక అభిషేక–అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి (ధూపదీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు) నేతృత్వంలో నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, సభ్యులు శ్రవణ్ కుమార్, లింగారావు, విష్ణుమూర్తి, తరుణ్, విజయ్, మహేందర్, విజయశ్రీ, మమత, శ్రీదేవి, స్వరూప, రజిత, వీణ శ్రీతో పాటు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జపాన్ కరాటే అసోసియేషన్ పోటీల్లో సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హై స్కూలు విద్యార్థుల ప్రతిభ

### పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు



**జనసముద్రం న్యూస్ 27 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**

ఇటీవల నిర్వహించిన జపాన్ కరాటే అసోసియేషన్ ఫోటోకాన్ బెల్ట్ పరీక్షల్లో సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు జి. అక్షర బ్లూ బెల్ట్, అలాగే ఎం. వర్షిక్ ఆరెంజ్ బెల్ట్ సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్లో చురుకుగా పాల్గొనడం అవసరం. రానున్న రోజుల్లో ఆత్మరక్షణలో కరాటే కీలక పాత్ర పోషిస్తుంది అని పేర్కొన్నారు.ఇదే విద్యార్థులు త్వరలో నల్లగొండ జిల్లా నకిరేకల్ లో జరగనున్న నేషనల్ కరాటే టోర్నమెంట్ లో పాల్గొననున్నారు.కరాటే మాస్టర్ కవ్వంపల్లి శ్రీనివాస్ విద్యార్థులకు నిబద్ధతతో శిక్షణ ఇచ్చి వారి ప్రతిభను వెలికి తీసినందుకు కరస్పాండెంట్ కార్తీక్ రావు ఆయనను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్, హెడ్మాస్టర్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రెతిరుపతి, ఉపాధ్యాయులుసరిత, లావణ్య,ఆశాబేగం,సురేష్, మమత,కవిత,శ్వేత,అనుష, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**జనసముద్రం న్యూస్ జమ్మికుంట అక్టోబర్ 27**

గత కొద్దిరోజుల క్రితం మడ్రివానిపల్లి గ్రామంలో జిల్లెల్ల మల్లారెడ్డి అనారోగ్యం తో చనిపోగా సోమవారం రోజు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించి మల్లారెడ్డి కుటుంబాన్ని వారి కొడుకు జలెందరుకు ప్రగాఢ సానుభూతినీ తెలుపుతూ,మనోధైర్యం కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, ధర్మకర్త పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి , గోపాల్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు వీరారెడ్డి, రాజీ రెడ్డి,భూంరెడ్డి మైనారిటీ నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# మోంతా తుఫాన్ దృష్ట్యా ఒంటిమిట్ట గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి:- పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ సుధాకర్



**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, అక్టోబర్ 27:**

ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం అతివేగమైన చలిగాలులు వీస్తూ రాబోవు 24 గంటలలో చెన్నై తీరం దాటి అవకాశం ఉన్నందున మన ఒంటిమిట్ట గ్రామ ప్రజలందరూ కూడా పాత ఇల్లు బోధ కొట్టాలు వంద సంవత్సరాల నాటి మిద్దెలు వానలు తడిసి కస్మాత్తుగా పడిపోవును అటువంటి వారు ఎవరైనా గ్రామంలో ఉన్నచో వర్షాలు తగ్గినంతవరకు గవర్నమెంట్ వారు వసతి కల్పించెదరు ఈదురుగాలులకు చిన్న పిల్లల ఆయాసం ఉన్న పెద్దలు చలిగాలు లకు బయటకు పంపకూడదు మరిగి కాల్చిన గోరువెచ్చని నీటిని తాగవలెను వానలకు తడవకుండా జలుబు జ్వరాలు రాకుండా గొడుగులు వాడవలెను ప్రజలకు అందుబాటులో గ్రామపంచాయతీ హెల్ప్ లైన్ సెల్ నెంబర్9398283957 అందుబాటులో ఉంటుంది.

# అర్హులైన నూతన లబ్ధిదారుల గృహాల కొరకు దరఖాస్తు చేసుకోండి.

## - మండల హౌసింగ్ ఏఈ. మారుతి.



**కుందుర్పి, అక్టోబర్ 27, జనసముద్రం న్యూస్ :**

. ప్రధానమంత్రి ఆవాసయోజన గ్రామీన్ 2.,0 పథకం కింద నూతన గృహాలు మంజూరు కొరకు అర్హులైన లబ్ధిదారులు నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల హౌసింగ్ ఏఈ. మారుతి సోమవారం విలేకరులుకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలోని అర్హులైన లబ్ధిదారులు స్థానిక గ్రామ సచివాలయాల వద్దకు అర్హులైన లబ్ధిదారులు వెళ్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో గృహాల మంజురు కొరకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అధికారులుకు అందజేయాల్సనవి ఏవనగా ఒకటి,లబ్ధిదారుని మరియు జీవిత భాగస్వామి యొక్క ఆధార్ కార్డులు,రగండు,బియ్యం కార్డు, మూడు, బ్యాంకు ఖాతా ఆధార్ లింక్ , నాలుగు, కుల ధ్రువీకరణ పత్రం,ఐదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం ,ఆరు, ఆన్ లైన్ భూమి పత్రం , ఆన్ లైన్ పొజిషన్ సర్టిఫికెట్ ఏడు, జాబ్ కార్డు వీటిని సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# హెచ్పి పెట్రోల్ బంక్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఏఎంసీ చైర్మన్.



**జనసముద్రం.రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రతినిధి (అక్టోబర్27)**

ఎల్లారెడ్డిపేట మండలం పదిర రాగట్లపల్లె ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటుచేసిన హెచ్పి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బాలచందర్ రెడ్డి గారి పెట్రోల్ బంక్ ను ఈరోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ సాబేర బేగం షేక్ గౌస్, హెచ్పి సేల్స్ ఆఫీసర్ బలరాం శర్మ , ముఖ్య అతిథులు డాక్టర్ సత్యనారాయణ స్వామి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు బాలచందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన ఉపాధ్యాయులుకు ఏపీటీ ఎఫ్ ఆధ్వర్యంలో సర్వీస్ రిజిస్టర్ లు పంపిణీ..





**కుందుర్పి ,అక్టోబర్ 27 జనసముద్రం న్యూస్:** మండలములో నూతనంగా విలులుకు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు ఎపిటీ ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ రిజిస్టర్లను పంపిణి చేసారు. . వివిధ పాఠశాలలకు వెళ్లి నూతన ఉపాధ్యాయులను అభినందిస్తూ వారికి సర్వీసు రిజిస్టర్ లును పంపిణి చేయడమైనదని పేర్కొన్నారు. ఇందులోభాగంగా మండల శాఖ అధ్యక్షులు, మంజునాథ, ప్రధాన కార్యదర్శి మైలార్, జిల్లా కౌన్సిల్లర్లు, రవికుమార్, శిరీష,ఈరప్ప, రామప్ప, శీనా, అఖిల్, అలివేలమ్మ పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డిని కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 27 జన సముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం రాజంపేట పట్టణంలో ఇటీవల రైల్వే బోర్డు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన డిఆర్సీసీ గుంతకల్లు రైల్వే సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి. రాజంపేటపట్టణంఆయనకార్యాలయం నందు కలిసి రైల్వే సంబంధిత సమస్యల మీద స్టాపింగ్ మరియు రైల్వే అభివృద్ధి పనులపై చర్చించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నవీన్,రామకృష్ణ, శివకుమార్ రాజు,కిరణ్ కుమార్,వెంకటసుబ్బయ్య ,శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉన్నండంటున్న.. సబ్ కలెక్టర్ భావన.

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 27 జనసముద్రం న్యూస్**




అన్నమయ్య జిల్లా, రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం లో నేడు సోమవారం సబ్ కలెక్టర్ హెచ్ యస్. భావన పత్రిక ప్రకటన లో మాట్లాడుతు...., ఆంధ్రప్రదేశ్ లో "ముందా" తుపాన్ నాలుగు రోజులు ఉంది కనుక ప్రభుత్వం మరియు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ని ప్రకటించింది.
ఆంధ్రప్రదేశ్లో కాకినాడ పరిధిలో తీరం దాటే అవకాశం ఉందని,తీరం దాటే సమయంలో బలమైన గాలులు గంటకు 70-80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని,ప్రజలు మూడు నాలుగు రోజులు ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని, వర్షాలు పడుతున్న సమయంలో పిల్లలు మహిళలు అందరూ జాగ్రత్తలు పాటించలని, అత్యవసరమైతేనే ఇంట్లో నుండి బయటకు రావాలని లేదంటే ఇంట్లోనే జాగ్రత్తగా ఉండలన్నారు. జిల్లాలో భారీ వర్షాల నేపథంలో ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు అన్నమయ్య జిల్లా రెవిన్యూ కార్యాలయం లో ఉన్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు.... జిల్లా కలెక్టర్ మొబైల్ నెంబర్ 8977942101,, రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం 9441344273,, రాజంపేట మండల కార్యాలయం 7981146205,, రాజంపేట మున్సిపల్ కార్యాలయం 08565 - 240336,, నందలూరు మండల కార్యాలయం 7981124493,, టి. సుండుపల్లి మండల కార్యాలయం 9701908386,, వీరబల్లి మండల కార్యాలయం 9494076667,, రైల్వే కోడూరు మండల కార్యాలయం 9100283994,, ఓబుళవారిపల్లి మండల కార్యాలయం 6300509697,, చిట్వేల్ మండల కార్యాలయం 9618873255,, పుల్లంపేట మండల కార్యాలయం 8309807937,, పెనగాలూరు మండల కార్యాలయం 9912516172,, ఈ నెంబర్లకు ఫోన్ చేసి రాజంపేట సబ్ కలెక్టర్ మరియు స్థానిక మండలల తహసీల్దార్ రెవిన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.
అలాగే చెరువులు, నదులు,వాగులు, వంకలు పొర్లి ప్రవహించేటప్పుడు రోడ్లు దాటేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.



# ఒంటిమిట్టలో తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 27:**
మండల కేంద్రమైన ఒంటిమిట్ట జడ్పీ హైస్కూల్లో తుఫాన్ నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ-1 లావణ్య తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు కంట్రోల్ రూమ్ లో ఉంటారన్నారు.

# మండల ప్రజలకు బిక్కవోలు పోలీస్ వారి సూచన

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:27**



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం :మొంథా తుఫాన్ నేపథ్యంలో బిక్కవోలు పోలీసు వారు మండల ప్రజలందరికి ముఖ్యమైన సూచనలు చేశారు వచ్చే రెండు మూడు రోజుల పాటు గాలులు,వర్షాలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందువలన బిక్కవోలు మండల ప్రజలందరూ కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. అత్యవసరమైతే బయటకు వెళ్లొద్దని,విద్యుత్ తీగలు,చెట్లు,స్తంభాల దగ్గరికి వెళ్లొద్దని,మీ పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని,చెరువులు, వాగులు,నదులు దగ్గరికి వెళ్లరాదని,ఇంటి తలుపులు,కిటికీలు బలంగా మూసి ఉంచమని,తినడానికి కావలసిన నీరు,ఆహారం సిద్ధంగా ఉంచుకోవాలని,గ్రామ సచివాలయం, వీఆర్ఓ,పోలీసు విభాగం సూచనలు తప్పనిసరిగా పాటించాలని,ఏదైనా ప్రమాదం లేదా విద్యుత్ లైన్ తెగడం గమనిస్తే వెంటనే సమాచారం ఇమ్మని,మొంథా తుఫాన్ సమయంలో జాగ్రత్తగా ఉండాలని,మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని,బిక్కవోలు మండల పోలీస్అధికారుల సూచనలు పాటించమని బిక్కవోలు ఎస్సై రవిచంద్ర కుమార్ కోరారు.

# హెల్ప్ చేయడంలో ముందుండే హెల్పింగ్ హాండ్స్.



**కొయ్యూరుజనసముద్రం న్యూస్.అక్టోబర్,తేది27**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,బట్టపనుకులు సహాయం చేసే చేతులు మిన్న, మానవ సేవే మాధవఅనే క్రమంలో బట్ట పనుకులు గ్రామంలో ఉన్నస్త్రీ మూర్తులు రామయమ్మ,అచ్చియమ్మ అనే ఇద్దరు వృద్ధ మహిళల యొక్క ఇబ్బందులు తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు మేముఉన్నాము అంటు ముందుకువచ్చారు.ఇద్దరు వృద్ధ మహిళలకు కావలసిన బట్టలు,దుప్పట్లు,రైస్ బ్యాగులు,నూనె, సబ్బులు మొదలగు నిత్యావసర సరుకులను అందించారు. అంతేకాకుండా వారి గృహానికి రేకులు వేయిస్తామని హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి టీ.మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు జి.తిరుపతి బాబు,యు.లక్ష్మణ్ మాస్టర్,విష్ణు,రంజిత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి పరిస్థితులపై ఒంటిమిట్టలో అక్టోపస్ మాక్ డ్రిల్ :- అన్ని శాఖల సమన్వయంతో విస్తృత శిక్షణ

**- ప్రజల్లో అప్రమత్తత, శాఖలలో సమన్వయం పెంచడమే లక్ష్యం - అక్టోపస్ డీఎస్పీ కృష్ణ**
**- ఉగ్రదాడి సన్నివేశంలో విభాగాల ప్రతిస్పందనను పరీక్షిస్తున్న అధికారులు**





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 27 :**
ఉగ్రదాడులు లేదా ఒకేసారి పలు చోట్ల భారీ సంఘటనలు జరిగితే ఎలా ప్రతిస్పందించాలి అనేదాన్ని పరీక్షించేందుకు అక్టోపస్ బృందం క్రియేటివ్ మాక్ డ్రిల్ సోమవారం రాత్రి తొమ్మిది గంటలకు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి రామస్వామి దేవస్థానం నందు నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం ఉదయం టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నందు పోలీసులు, రెవెన్యూ, వైద్యం, అగ్నిమాపక, విద్యుత్, టీటీడి, దేవస్థానం సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులకు అవగాహన కల్పించడంతోపాటు, సమీక్షను అక్టోపస్ డి.ఎస్.పి కృష్ణ నిర్వహించారు. డ్రిల్లో ప్రత్యేకంగా ఒక కల్పిత ఉగ్రవాది టీమ్ ఏర్పాటు చేశారు. వీళ్ల ద్వారా ఒకేసారి పలు చోట్ల చిన్నపెద్ద సంఘటనలు సృష్టించి విభాగాల ప్రతిస్పందనను పరీక్షిస్తారు. ఒక్కో సంఘటనకు పోలీసు బృందం పరిసరాలను నియంత్రించి ప్రజలను శాంతంగా సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వైద్య బృందం తాత్కాలిక ట్రీయాజ్ చేసి గాయపడిన వారిని ఆస్పత్రికి పంపడం. అగ్నిమాపక విభాగం, విద్యుత్ శాఖ అవసరమైతే సరఫరాను నిలిపివేసి ప్రమాదాన్ని నియంత్రించడం, ట్రాఫిక్ నియంత్రణ, రెవెన్యూ శాఖ పునరావాస ఏర్పాట్లు కూడా ఉంటాయి.
అక్టోపస్ డీఎస్పీ కృష్ణ మాట్లాడుతూ , "మనం ఒకేసారి పలు చోట్ల సమస్యలు వచ్చేశాయనుకుని ప్రాక్టీస్ చేస్తున్నాం. ముఖ్యమ్మైన విషయం ం అన్ని శాఖల మధ్య సమన్వయం పెరిగితేనే ప్రజలకు భద్రత ఉంటుంది.
ఈ డ్రిల్ భయం కలిగించడానికి కాదు, అవసరమైన ప్రతిస్పందనను మెరుగుపరచడానికే" అని అన్నారు.
ఇన్స్పెక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ
"ఒంటిమిట్ట వంటి ప్రసిద్ధ ఆలయాల్లో ఏదైనా సంఘటన జరగకుండా ఉండటం కోసం ఇలాంటి మాక్ డ్రిల్ చాలా అవసరం. ప్రజలు భయపడకుండా అధికారులచెప్పినట్టుఉండాలని మనం కోరుతున్నాం. ఇది సాధన మాత్రమే. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. దీని ప్రధాన ఉద్దేశ్యం శాఖల మధ్య సమన్వయం పరీక్షించడం, ప్రజల ఎవాక్యుయేషన్ త్వరగా మరియు సురక్షితంగా చేయడం, వైద్య సేవల సమన్వయంబీ మరియు భవిష్యత్తులో నిజమైన అత్యవసర పరిస్థితుల్లో స్పందన వేగం పెరిగేలా ఏర్పాట్లు చేయడం. " అని అన్నారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్ రెడ్డి, సీఐ బాబు, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, గంగులప్ప, వైద్య సిబ్బంది, ఫైర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం..

**- బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెలంగాణ సర్కార్ లక్ష్యం..**
**- ఎమ్మెల్యే భూక్ మురళీనాయక్**





**మహబూబాబాద్ జిల్లా .జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27**
మహబూబాబాద్ మునిసిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రం లో రోల్మోడల్గా తీర్చిదిద్దుతామనిస్థానికఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట మునిసిపాలిటీకి రూ.59.62 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరీ చేయడాన్ని హర్షిస్తూ స్థానిక తహసీల్ కార్యాలయం ఎదుట సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీఎం సలహాదారులు వేం నరేందర్రెడ్డి, ఎంపీ పోరిక బలరాంనాయక్ ఫ్లెక్సీకి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం మానుకోట మునిసిపాలిటీకి రూ.50 కోట్లు మంజూరీ చేశామని పైలాన్ కట్టి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. పట్టణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్టబడి ఉందని చెప్పారు.
రూ.59.62 కోట్ల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాల్వలు, పార్కుల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలల మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర సర్కార్ ప్రత్యేకంగా నిధులు కేటాయిం చినట్లు తెలిపారు. మానుకోటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో నెం బర్వన్గా నిలుపుతామని చెప్పారు. తొలుత 30వ వార్డులో రూ.20 కోట్లతో చేపట్టే తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు, అభిమానులు, పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులను ఆదేశించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు అక్టోబర్:27**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తిఎంపీడీఓ కార్యాలయంలో మొంథా తుఫాన్ను ప్రభావం అధికంగా ఉంటుందన్న వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేసిన ఏర్పాట్లు గురించి అనపర్తి నియోజకవర్గం మండలం స్థాయి అధికారులతో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించి పలు సలహాలు,సూచనలు చేశారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దూసుకొస్తున్న మొంథా తుపాను తీవ్రత దృశ్య రాష్ట్ర ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉండి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని,దానిలో భాగంగానే సోమవారంనుంచి తుఫాను ప్రభావం మొదలవుతుందనేది అంచనా ఉన్న నేపథ్యంలో సోమవారం అనపర్తి నియోజకవర్గం లో నాలుగు మండలాలు కు సంబంధించి అధికారులు ఏ విధంగా అప్రమత్తం అయ్యారు,ఏ విధంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నారనే దానిపైన ఒకసారి సమీక్ష నిర్వహించామన్నారు.అనపరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ సమీక్ష నిర్వహించి,నాలుగు మండల అధికారులు ఒక టీం గా ఏర్పడి ప్రభుత్వ సూచనలు మేరకు జిల్లా కలెక్టర్ మార్గ నిర్దేశాలకు అందరూ ఎలెక్ట్ గా ఉన్నారని, వాళ్లకు కొన్ని కొన్ని సూచనలు సలహాలను వారికి కూడా అందించారు.తప్పనిసరిగా ఈ నాలుగు రోజులుఅధికారులతోపాటుకూటమినాయకులందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం 24/7 పర్యవేక్షణ చేసి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు నియోజకవర్గంలో తలెత్తకుండా చర్యలు తీసుకోవడంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీఓలు,తహసీల్దార్ లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జంప్ రోప్ క్రీడకు ఉజ్వల భవిష్యత్తు ఉంది: సీవి సుబ్బయ్య






**విజయవాడ, అక్టోబర్ 27,( జనసముద్రం న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ లాల్ బహుదూర్ శాస్త్రి నగర్ లోని వంగవీటి మోహనరంగా కమ్యూనిటీ భవనంలో గత రెండు రోజులుగా ఎంతో ఉత్సాహంగా కొనసాగుతున్న ఆరవ రాష్ట్రస్థాయి జంప్రోప్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారిక నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు తనయుడు, టిడిపి యువ నాయకులు బోండా సిద్ధార్థ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బోండా సిద్ధార్థ మాట్లాడుతూ జంప్ రోప్ క్రీడ ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో అభివృద్ధి చెందుతుందని మన జిల్లా నలుమూలల కూడా ఈ క్రీడను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అనంతరం క్రీడల బట్టల స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా గారికి ఎంతో మక్కువ ఉందని క్రీడలను క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించడానికి ఆయన ఎప్పుడు ముందుంటారని అన్నారు. పోటీల నిర్వాహకులు అంతర్జాతీయ క్రీడాకారుడు విజయ్ కుమార్ గోగులమూడి ని అభినందించారు.
భవిష్యత్తులో మన జిల్లా తరఫున మన నియోజకవర్గంలో ఇటువంటి కార్యక్రమాలను మరెన్నో నిర్వహించాలని, నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలని కూడా సమకూర్చడానికి వెనకడుగు వేయమని అన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ జంప్ రేపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సివి సుబ్బయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో జంప్ రోప్ క్రీడకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జంప్ రోప్ గౌరవ అధ్యక్షులు రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సీవి సుబ్బయ్య, జిల్లా కార్యదర్శులు, సాంబశివరావు, గురుమూర్తి, అనిల్, మురళి, 62వ డివిజన్ ఇంచార్జి పైడి శీను, అధ్యక్షులు జలగం రాజారావు, కార్యదర్శి శనగల మరియా బాబు, ఉపాధ్యక్షులు పోకతోట శివకృష్ణ, మైనారిటీ సెల్ నెంబర్ షైక్ బాషా, యూత్ విభాగ మెంబెర్ దూత బాలరాజు, న్యాయవాదులు ఉపాధ్యాయులు పోకతోట సుమలత, షేక్ నసీమా, పెదపాటి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## జూలకంటి వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో పాల్గొన్న ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 27:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తిలో సోమవారం జరిగిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు గౌతమ్ రెడ్డి, తేజస్విని ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక హెలికాప్టర్లో ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి తన ఆశీస్సులు అందజేశారు.
ఆయన వెంట పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి క్షేత్రం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 27 ద్వారకా తిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకుని గా విరాజిల్లుతున్న
శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని తొలి సోమవారం మరియు స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో స్వామి వారి దర్శనానికి వేకువజాము నుంచి భక్తులు బారులుదీరారు. తెల్లవారుజామునే దేవస్థానం సిబ్బంది ఆలయాన్ని పరిసరాలను సుగంధ భరిత పుష్పమాలికలు ,మామిడి తోరణాలు ,అరటి బోదెల తో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అర్చకులు గర్భాలయంలో కొలువైన స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృతాల తో అభిషేకాలు చేశారు. మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు.
హరిహర మహాదేవ అంటూ వందలాది మంది భక్తులు శివ నామస్మరణ చేస్తు స్వామివారిని దర్శించుకున్నారు. వర్షం కారణంగా స్వామివారి గ్రామోత్సవాన్ని రద్దు చేశారు.

## రొబ్బసింగి గ్రామస్తులకు తీరని నీటి కష్టాలు -పట్టించుకోని పంచాయతీ అధికారులు.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్,అక్టోబర్,తేది 27**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, డౌనూరు పంచాయతీ పరిధిలోగల రొబ్బసింగి గ్రామస్తులకు తీరని నీటి కష్టాలు.
గ్రామంలో నీటి కొరత ఉందని,రెండు, మూడు సార్లు మోటర్ బాగుచేసిన వెంటనే పాడైపోతుందని, శాశ్వత పరిస్కారం చూపించాలని అధికారులకు,ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని,రెండు నెలలుగా నీటి సమస్య వలన బాధపడుతున్నామని ఆర్టీఐ రాష్ట్ర సభ్యులు పంద్రా గంగరాజు, పంద్రా దావీదు,కూడా సాంబా తెలియజేసారు. ఊర్లో ట్యాంక్ ఉంచుకొని,ఇంటింటికి కొళాయి ఉంచుకొని కూడా పంచాయతీ అధికారులు త్రాగునీటిని అందించలేకపోయారని, గ్రామంలో ఉన్న ఒకరి వ్యక్తిగత మోటర్ పంపు దగ్గరకు వెల్లి నీరు తెచ్చుకోవలసి వస్తుందని,కనుక అధికారులు చొరవ చూపించి సత్వరమే నీటి సమస్యను తీర్చాలని,అలాగే పాత మోటర్ స్థానంలో కొత్త మోటర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు





**దొనకొండ అక్టోబర్ 27 జనసముద్రం :**
మండల కేంద్రంలో స్థానిక విరాట్ నగర్ లోని శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని దొనకొండ శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామివారికి తెల్లవారుజాము నాలుగు గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్తీకదీపం వెలిగించి హర హర మహాదేవ శంభో శంకర అంటూ ప్రదక్షిణలు చేశారు తదనంతరం పూలు పండ్లు నారికేల మహా నివేదన లు సమర్పించి హారతులు ఇచ్చారు కార్యక్రమంలో దీక్ష దారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు

## రూ.73.00 లక్షల రూపాయల నిధులతో కాటమయకుంట నుండి రాజులపల్లె వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డును పరిశీలించిన మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి :



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27**
రాయచోటి నియోజకవర్గం కాటిమాయకుంట గ్రామం నందు కాటిమాయకుంట రోడ్డు నుండి హరిజనవాడ మీదుగా రాజులపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డును పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ..
ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలోని రోడ్లను రాజీ పడకుండా నాణ్యతతో నిర్మించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదరభాష,అజాసలిఖాన్,దేవర ప్రభాకర, సురేష్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గుట్టపల్లి కిషోర్, రఘునాథ, కుమార, రవిశంకర మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## జెట్టి గురునాథం జగన్మోహన్ రెడ్డి తొత్తుల కాదు కాపు నాయకుడిలా మాట్లాడండి. జనసేన పార్టీ మండల అధ్యక్షులు చీదరాలమధుబాబు

**జనసముద్ర న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 27**
కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైస్సార్సీపీ కాపు నాయకులు రాబోయే రోజుల్లో కాపు ద్రోహులుగా మిగిలిపోతారు .కాపుల్ని రాజకీయంగా వాడుకోవడం మానేసి కాపుల అభివృద్ధికి కృషి చేయండి. జనసేన పార్టీని గాని పవన్ కళ్యాణ్ కానీ విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతాం.... మీ చింతలపూడి జనసేన నాయకుడు చీదరాల. మధుబాబు

## ప్రజలందరూ టీబీ వ్యాధి పట్ల శ్రద్ధ వహించండి.

- అవగాహనతోనే టీబీ వ్యాధిని అరికట్టవచ్చు.
- టీబి వ్యాధి రహిత దేశం ప్రజలు సహకరించాలి.
- ఋషి సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో అవగాహన సదస్సు.
- టీవీ ముక్త్ ,భారత్ అభియాన్ పోస్టర్లు విడుదల,
- స్థానిక ఆసుపత్రి అధికారులు ఆధ్వర్యంలో టిబి, కార్యక్రమం






**కుందుర్పి, అక్టోబర్ 27, జనసముద్రం న్యూస్ :.**
మన భారతదేశం ప్రజలకు టీబి వ్యాధి ప్రబల కుండా టిబి రహిత భారతదేశంను ముందుకు కొనసాగించడానికి ప్రజలందరూ సహకరించాలని కుందుర్పి ఋషి సైన్స్ అండ్ హార్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,టి,అరుణ నిలుపునిచ్చారు.
సోమవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఋషి సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలతో టీవీ వ్యాధిపైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమంను స్థానిక ఆసుపత్రి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ, టిబి,అధికారులు మాట్లాడుతూ. టీవీవ్యాధిప్రబలడానికిప్రధానకారణాలువాతావరణం, మట్టి కాలుష్యం ,పొగ, అని తెలిపారు.
ఈ వ్యాధి సంక్రమణ గురించి విద్యార్థులకు నిశితంగా వివరించి చైతన్యపరిచారు. తొలత టీబీ అంతం, భారత్ పంతం అని యువతి యువకులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. టీవీ ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్లను వారు చేతులు మిదుగా విడుదల చేశారు. ముఖ్యంగా యవతి,యువకులు చైతన్యవంతులై గ్రామీణ ప్రాంతాలలో టీబీ వ్యాధి పట్ల ప్రబల కుండ సలహాలు, సూచనలు తెలియజేసి అవగాహన కల్పించాలని తెలిపారు. టీవీ వ్యాధి పట్ల ప్రజలందరూ శ్రద్ధ వహించాలని కోరారు.
అంతేకాకుండా టీవీ వ్యాధి పట్ల ప్రజల అవగాహనతోనే ఈ వ్యాధి సోకకుండా అడ్డుకట్ట వేయడానికి సాధ్యమన్నారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి టీబీ అధికారులు, శివకుమార్ సత్యనారాయణ లు , విచ్చేశారు. స్థానిక ఆసుపత్రి సిబ్బంది , వరలక్ష్మి ,భాగ్యమ్మ, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు, ఒకటి రెండు ,మణికంత, నరేష్ కళాశాల సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు మొంద తుపాన్ హెచ్చరికలు జారీ చేస్తున్న కూటమి నాయకులు, అధికార యంత్రాంగంబి




**జనసముద్రం న్యూస్,అక్టోబర్ 27**
**చింతలపూడి ప్రతినిధి**
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ,ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ సూచనల మేరకు ఉదయం 9:00 గంటలకు ఎర్రగుంటపల్లి గ్రామంలో చెరువు దగ్గరలో నివసించే ప్రజల ఇంటి ఇంటికి వెళ్లి తుఫాన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలని తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి శ్రీమతి తాళ్లూరి రాధా రాణి, పంచాయతీ ప్రెసిడెంట్ తులిమిల్లి రాణి, వి.వెంకటేశ్వర రెడ్డి వైస్ ప్రెసిడెంట్ ఏ అవసరం వచ్చినా ప్రజలకు , కూటమి నాయకులు,మండల ఎంపీడీవో, ఎంఈఓ, వారితో పాటు రెవిన్యూ అధికారులు,గోకవరపుపుల్లారావు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వారి సిబ్బంది, సచివాలయం సిబ్బంది,హెల్త్ డిపార్ట్మెంట్, అంగనవాడి సిబ్బంది, కార్యకర్తలు అందుబాటులో ఉంటారని చెప్పారు, ప్రజల కోసం అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు

## ముంచుకొస్తున్న మొంత తుఫాన్ విద్యుత్ సిబ్బందిని అలర్ట్ చేస్తున్న దొనకొండ మండల విద్యుత్ శాఖ ఏఈ ఎస్ కె నాగూర్ షరీఫ్



**దొనకొండ అక్టోబర్ 27 జనసముద్రం :**
మొంత తుఫాను ప్రభావంతో కొరియానున్న భారీ వర్షాలు వేరుచనున్న పెనుగాలు పట్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలని ప్రజలకు సలహాలు సూచనలు జాగ్రత్తలు మొంత తుఫాను దృశ్య ప్రజలందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి ఏమైనా సమస్య అనిపిస్తే ఎప్పటికప్పుడు విద్యుత్ సిబ్బందితో మాట్లాడుతూ ఉండండి
విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలి ఏమైనా విద్యుత్ స్తంభాలు పడిపోయిన గాని కరెంటు వైర్లు ఏమైనా తెగిపడినా గాని వాటిని ఎవరు తాకరాదు కరెంటు లైన్లపై చెట్లు కానీ కొమ్మలు కానీ ఫ్లెక్సీలు గాని పడిన యెడల విద్యుత్ సిబ్బందికి తొలి తెలియపరచగలరు.
కరెంటుకు సంబంధించి ఏ సంఘటన జరిగిన వెంటనే మీకు సంబంధించిన సబ్ స్టేషన్కు గాని విద్యుత్ సిబ్బంది గాని తెలియచేయపరచగలరు దొనకొండ మండల ప్రజలందరూ కరెంటుతో అత్యంత అప్రమత్తంగా ఉండండి మరియు విద్యుత్ శాఖకు సహకరించండి.

## అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సీపీ ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా మజ్జిగ జయచంద్ర రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్27.**
అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సీపీ జిల్లా ఐటి వైస్ ప్రెసిడెంట్ గా రామాపురం మండలానికి చెందిన మజ్జిగ జయచంద్ర రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి పార్టీ ఉత్తర్వులు వెలువడినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు గ్రామం మజ్జిగవాండ్ల పల్లె కు చెందిన మజ్జిగ జయచంద్ర రెడ్డి కి వై ఎస్ ఆర్ సి పి అన్నమయ్య జిల్లా ఐటి వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నన్ను నమ్మి అన్నమయ్య జిల్లా ఐటి వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యత ఇచ్చినందుకు ఎంతో గర్వంగా భావిస్తున్నాను అని అన్నారు. శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తాను అని అన్నారు. అలాగే మా ఐటి వింగ్ కమిటీ సభ్యులు, ఇతర వింగ్స్ నాయకులు మరియు కార్యకర్తలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్సీపి సిద్ధాంతాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు.
నన్ను నమ్మి పార్టీ కోసం నా కష్టాన్ని చూసి నామీద నమ్మకంతో పదవి కోసం సహకరించిన ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి కి, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కి, రాష్ట్ర అధికార ప్రతినిధి (హిందూపురం పరిశీలకులు) రెడ్డప్ప రమేష్ కుమార్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు ఆకేపాటి




అమరనాథ రెడ్డి కి, రాష్ట్ర ఐటి వింగ్ సభ్యుడు రమేష్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## మొంత తుఫాను పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : మోడీ ఆంజనేయులు

**దొనకొండ అక్టోబర్ 27 జనసముద్రం :**
కోస్తా తీరాన్ని తాకనున్న అతి తీవ్ర తుఫాను మొంత నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దొనకొండ మండలఅధ్యక్షుడుమోడీఆంజనేయులు సూచించారు.
తుఫాను ముందస్తు ఏర్పాట్ల పై పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మోడీ ఆంజనేయులు మాట్లాడుతూ తీవ్ర తుఫాను కారణంగా పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దన్నారు. ప్రభుత్వం అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుందని అన్ని మండల కేంద్రాల్లో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఏదైనా విపత్తు ఎదురైతే వెంటనే స్పందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. సోమవారం నుండి మూడు రోజులపాటు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని, కూరగాయలు, పాలు, నిత్యావసర సరుకులు, అత్యవసర మందులు కొనుగోలు చేసుకోవాలని మోడీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.
భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు,ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పునరావాస శిబిరాలకు తరలి వెళ్లాలని సూచించారు. వర్షాలు పడుతున్నప్పుడు పిడుగులు పడే ప్రమాదం ఉందని చెట్ల కిందకి వెళ్ళవద్దని సూచించారు. తుఫాన్ నష్ట నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు



సిద్ధంగా ఉంటారని అన్నారు.
దొనకొండమండలంలోని అధికారులు ఎప్పటికప్పుడుతుఫాన్సమాచారాన్నిఉన్నతాధికారుల కు, తనకు తెలియజేయాలని మోడీ ఆంజనేయులు కోరారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# వేమన. రూహి పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ కటింగ్ మూడు పూటలా అన్నదానం

## ఎన్.ఆర్.ఐ. దంపతులు వేమన శ్రీనివాస్ వేమన పుష్పలత



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27**

ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బి కమ్మ పల్లె/బొమ్మ వరం కమ్మ పల్లె గ్రామ వాస్తవ్యులు ఎన్.ఆర్.ఐ. దంపతులు వారి ముద్దుల కుమార్తె వేమన. రూహి పుట్టినరోజు సందర్భంగా సదరు మండలంలోని పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపాన అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం 27-10-2 025న ఉదయం అల్పాహార టిఫిన్ పొంగలి వడ, ఉప్మా, చెట్నీ, సాంబార్, మధ్యాహ్నం భారీ కేక్ కటింగ్ , అనంతరం గొప్ప అన్నదానం ప్రత్యేకమైన అద్భుతమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వృద్ధ మహిళలు వృద్ధ పురుషులు, దివ్యాంగులు, బాల బాలికలు, ఆ దారిన వెళ్లే బాటసారులు చిన్నారి వేమన రూహి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పండుగ వాతావరణం లాగా ఆకలి తీర్చుకున్న వారందరూ చిన్నారి వేమన. రూహి కి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు వారి కుటుంబ పెద్దలు వేమన. రూహి తాత పెద్దలు కీర్తిశేషులు వేమన శేషయ్య నాయుడు వారిని గుర్తు చేసుకుంటూ వేమన.రూహి అవ్వ గారు వేమన లక్ష్మి రేఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్ ఆర్ ఐ దంపతులు వేమన. రూహి తల్లి,తండ్రులు, వేమన. శ్రీనివాస్ ,వేమన. పుష్పలత, దంపతులకు ప్రత్యేకమైన ధన్యవాదాలుతో కూడిన కృతజ్ఞతలు తెలుపుకుంటూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం బృందం మరియు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరు పేరునా చిన్నారి వేమన .రూహి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మరి ఎంతోమంది పేదల ఆకలి తీర్చాలని చిన్నారి వేమన. రూహి 6. వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆశ్రమం బృందం.

# చింతలపూడి మండలం లో ఎక్స్ఛేంజ్ వారు దాడులు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 27**

ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం గ్రామం లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేశావతు సావిత్రి అను మహిళ వద్ద నుండి (02) లీటరు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , ఆమె ను అదుపులోకి తీసుకుని , ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది .

అలాగే ఇస్టఫ్ ఏలూరు ఎస్.ఐ.ఎండీ. ఆరిఫ్ మరియు వారి సిబ్బంది కలిసి కామవరపుకోట మండలం కొండాగూడెం మరియు వీరిశెట్టిగూడెం గ్రామాలలో ఎక్సైజ్ నరములు కొరకు దాడులు నిర్వహించగా , నల్లూరి కుమారి మరియు జొన్నకూటి వేంకటేశ్వర రావు ల వద్ద నుండి (2) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని వారి ఇరువురి పై కేసు నమోదు చేయడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు లు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ సి. ఐ. అయిన పి.అశోక్ తెలిపినారు!

# ప్రాజెక్ట్ నిర్మాణ పనులు మొదలుపెట్టాలని వరికెపూడిశెల జలసాధన సమితి ఆధ్వర్యంలో మాచర్ల ఎమ్మార్వో కి వినతి పత్రం




**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 27**

నేడు అనగా 28 అక్టోబర్ 2025 మంగళవారం ఉదయం 9:30ని.లకు పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్ కి వరికపూడిశెల ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించవలసిందిగా కోరుతూ వినతి పత్రం ఇవ్వబోతున్నట్లు వరికెపూడిశెల జలసాధన సమితి సభ్యులు తెలిపారు.

కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

# శ్రీ కుంతీదేవి అమ్మవారి ఆలయంలో భారీ అన్న సమారాధన.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల గ్రామం అంబేద్కర్ సెంటర్లో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై విరాజల్లుతున్న శ్రీ కుంతి దేవి అమ్మవారి ఆలయంలో తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకుని అనంతరం సోమవారం ఎస్సీ కాలనీ ఆధ్వర్యంలో వైభవ వేతముగా ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధకార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలలో నుండి వచ్చిన 3500 మంది పైనే భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇమ్మడి రత్నాజీ, గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత, మల్లి పెద్ది రాజేంద్ర, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఉక్కుర్తి వెంకటరావు, చిలుకూరి చంద్రం, చెన్నూరు రామకృష్ణ, నాగరాజు, జై భీమ్ సేవా సంఘం అధ్యక్షులు తాడేపల్లి రమేష్ ,పొంగులేటి నాగేశ్వరరావు, కోశాధికారి అందుగుల రాములు, తాడేపల్లి సుబ్బారావు వెంకన్న, అందుగుల వీర్రాజు, మధు ,ఎస్సీ కాలనీ గ్రామస్తులు,స్థానిక నాయకులు తదితరులున్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన కారంపూడి పట్టణ టీడీపీ నేతలు

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మట్టి కి నిమిత్తం 20,000రూ.లు అందజేత



**జనసముద్రంన్యూస్, కారంపూడి, అక్టోబర్ 27:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లో జరిగిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్ళే సమయంలో గుండెపోటుతో మృతి చెందిన కారంపూడి కి చెందిన మట్టపల్లి శ్రీనివాసరావు మృతదేహాన్ని టీడీపీ నేతలు సందర్శించి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం ఇరవై వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ శ్రీనివాసరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసిందని అన్నారు. వారి కుటుంబానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నేతలు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే బ్రహ్మానందరెడ్డి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా నిలుస్తారని వారు తెలిపారు. శ్రీనివాసరావు కి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, సీనియర్ నాయకులు మునుగోటి సత్యం, చప్పిడి రాము,బోల్నేడి శ్రీనివాసరావు, కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ,పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, సొసైటీ అధ్యక్షుడు నాగారపు రామకృష్ణ ,బోల్నేడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి






**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27**

నియోజకవర్గం లోని పలు గ్రామాల ప్రజలకు “ముఖ్యమంత్రి సహాయ నిధి” ద్వారా 51 మందికి మంజూరైన 51 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి “మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి” ఆదేశాల మేరకు వారి సోదరులు మరియు టీడీపీ నాయకులు డాక్టర్ “మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి”చేతులమీదుగాబాధితకుటుంబాలకు అందజేయడం జరిగింది.

లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కోటని ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాయచోటి నియోజకవర్గం లో 800 మంది వరకు అనారోగ్య బాధ్యతలకు చెక్కులు అందజేయడం జరిగిందని తెలియజేశాడు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రి “నారా చంద్రబాబు నాయుడు” కి, మంత్రి “మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి” కి, టీడీపీ నాయకులు “మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి” కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు..

# శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు పదివేల నుటపదహారు రూపాయలు విరాళం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:27**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి లో పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు బలభద్రపురం గ్రామ వాస్తవ్యులు నల్లమిల్లి వెంకటకృష్ణా రెడ్డి శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు శ్రీ అయ్యప్పస్వామి నూతన అలయంనకు 10116రూపాయలువిరాళంగా కమిటివారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఆలయ నిర్మాణం దాతలు మరియు భక్తులు సహకారంతో అతి సుందరంగా రూపుదిద్దుకుంటుంది అని అతి తొందరలోనే గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు,నాయకులు అందరి సహకారంతో దేవాలయప్రతిష్ట కార్యక్రమం జరిపిస్తామని ఆయన తెలియజేసారు.

# ఈ నెల 30 న రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

## .ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్




**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27 నల్గొండ జిల్లా దేవరకొండ**

దేవరకొండపట్టణకేంద్రంలోని భవిత డిగ్రీ&జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వంపేదవిద్యార్థులజీవితాలతో చేలగటమాడుతుందని. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి,కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చెయ్యకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు.ముత్యాల రామలింగం గుండాల మల్లేష్,రసమళ్ళ సింహాద్రి, వరుణ్ తేజ్, ఆంజనేయులు,మనోహర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారుపునిచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కొమెర దుర్గారావు కుటుంబ సభ్యులు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 27:**

మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడు జూలకంటి గౌతమ్ రెడ్డి & తేజశ్విని ల వివాహ రిసెప్షన్ ఫంక్షన్ కి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలి:ఎస్సై అభిలాష్




**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 27 :(కోహెడ ప్రసాదరావు)**

డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలు సహకరించాలని ఎస్సై అభిలాష్ కోరారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామ ప్రజలతో ఈ మేరకు సోమవారం సమావేశం నిర్వహించారు.

ఎస్సై పి. అభిలాష్ లో మాట్లాడుతూ, పరిష్కరించగలిగే సమస్యలు ఉంటే ఇక్కడికిక్కడే పరిష్కారం చేస్తామని తెలిపినారు. ప్రజల సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగింది.అలాగే డ్రగ్స్ ను నిర్మూలించడం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు.మీ వంతు కృషిగా డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న అటువంటి వ్యక్తుల సమాచారం అందించాలని కోరారు. మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

మండలంలోని కోనేరుపల్లె, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్, చిట్యాలపల్లి, దేశాయిపేట, మంగళపల్లి, చాకుంట గ్రామాల్లో ఐకెపి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి కటింగ్ లేకుండా రైతుల పంటను కొనుగోలు చేయాలని, వారు పండించిన చివరి గింజ వరకు కొనేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగల్లు జలాశయ నీటితో పరవాళ్ళు తొక్కుతున్న కుంటలు చెరువులు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27**

లక్కిరెడ్డిపల్లి మండలం లోని ప్రతి కుంట ప్రతి చెరువు నీటితో నిండి పరవళ్ళు తొక్కుతున్నాయి నీటిని చూసి రైతులు ఆనందంతో వరి నారు పోయడానికి యత్నాలు చేస్తున్నారు రాష్ట్ర రవాణా యుజన క్రీడా శాఖ మంత్రి వండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో వెలిగల్లు జలాశయ నీరు గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాలలోని చెరువులకు నీళ్లు మంత్రి ఆదేశాల మేరకు అధికారులు చెరువులకు నీరు మళ్ళించారు రైతులందరూ మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్



**జనసముద్రం న్యూస్ 27 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**

తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు తమ్ముడు వరికెల సునీత, రాజు, దంపతుల కుమార్తె చిరంజీవి రక్షిత సారీ ఫంక్షన్ కుమారుడు శ్రీ హర్షవర్ధన్ దోతి కట్టు కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సురావు బాపురావు, నాగూర్ల నరేష్, కోడెపాక సారయ్య, జింక జువ్వ రాజు, తలగంప స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఐ వెంకటరమణ ను సన్మానించిన మాచర్ల ఆర్యవైశ్య ప్రముఖులు




**జనసముద్రం న్యూస్, మాచర్ల టౌన్, అక్టోబర్ 27**

ఈనెల 24వ తేదీన కొత్తగా మాచర్ల పట్టణానికి వచ్చిన సిఐ వెంకటరమణ ను మాచర్ల పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు సన్మానించడం జరిగినది. వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, గుండా రవి ప్రసాద్, సేగు నాగేశ్వరావు, కంభంపాటి అమర్, చేపూరి ప్రసాదు, తొండపు హనుమంతరావు, గోల్డ్ శివ ఉన్నారు.

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram